TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 182 | ఎడిటర్ : ఎం. రమేష్ | ఆదివారం, జూన్ 2, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-



## గన్నవరంలో..
# బాబుకు ఘనస్వాగతం

### సీఎం..సీఎం అంటూ కార్యకర్తల నినాదాలు





విజయవాడ,జూన్1(పీపుల్స్ మోటివేషన్):

హైదరాబాద్ నుంచి విజయవాడ విమానాశ్రయానికి చేరుకున్న తెదేపా అధినేత చంద్రబాబుకు పార్టీ నేతలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు తెలుగుదేశం కూటమికి అనుకూలంగా రావటంతో పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. సీఎం.. సీఎం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎగ్జిట్ పోల్స్ ఫలితాల పట్ల సీనియర్ నేతలు దేవినేని ఉమా, యార్లగడ్డ వెంకట్రావు, కొల్లు రవీంద్ర, బోడె ప్రసాద్, కాగిత కృష్ణప్రసాద్ తదితరులు సంతోషం వ్యక్తం చేశారు. అందరికీ అభివాదం చేస్తూ చంద్రబాబు..ఉండవల్లిలోని నివాసానికి బయలుదేరి వెళ్లారు. పోలింగ్ ముగిసిన తర్వాత విదేశీ పర్యటనకు వెళ్లిన చంద్రబాబు.. దాదాపు మూడు వారాల తర్వాత తిరిగి అమరావతి వచ్చారు. అటు.. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ విద్యుత్ కాంతులతో ధగధగలాడుతోంది.



## ప్రశాంతంగా ముగిసిన సార్వత్రిక ఎన్నికలు

- ఏడు రాష్ట్రాల్లో జరిగిన పోలింగ్
- బెంగాల్‌లో పలుచోట్ల హింసాత్మక ఘటనలు
- సీపీఎం, ఐఎస్ఎఫ్ నేతలు, కార్యకర్తల మధ్య ఘర్షణ

6

## లోక్‌సభలో.. 12 సీట్లు గెలుస్తాం

- సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తి కర వ్యాఖ్యలు




హైదరాబాద్, జూన్1(పీపుల్స్ మోటివేషన్): సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తి కర వ్యాఖ్యలు చేశారు. లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ 12సీట్లు గెలుస్తున్నాం...నాలుగు కేంద్ర మంత్రి పదవులు వస్తాయని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం సాయంత్రం లోక్ సభ ఎన్నికల సుదీర్ఘ పక్రియ ముగియడంతో సర్వే సంస్థలు తమ ఎగ్జిల్ పోల్స్ వెల్లడించాయి. లోక్ సభ ఎన్నికల్లో గెలుపు ఎవరిది..ఏ పార్టీకి ఎన్ని సీట్లు వస్తాయి..రాష్ట్రాల వారీగా ఎగ్జిల్ పోల్స్ సంస్థలు తమ సర్వే రిపోర్టులను చెబుతు న్నాయి. ఎగ్జిట్ పోల్స్ ప్రకారం.. తెలంగాణలో కాంగ్రెస్ కు అధిక సీట్లు వస్తాయని తెలుస్తోంది. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ఈ ఆసక్తి కర వ్యాఖ్యలు చేశారు.

## ముగిసిన మోడీ ధ్యానముద్ర

- తిరువళ్లూరు విగ్రహం వద్ద నివాళి
- ఢిల్లీకి తిరుగు ప్రయాణం



కన్యాకుమారి,జూన్1(పీపుల్స్ మోటివేషన్):

తమిళనాడులోని కన్యాకుమారిలో స్వామి వివేకానంద శిలాస్మారకం వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేపట్టిన సుదీర్ఘ ధ్యానం ముగిసింది. గురువారం సాయంత్రం ప్రారంభమైన ధ్యానం.. 45 గంటలపాటు కొనసాగింది. ఈ క్రమంలోనే ఉదయం సూర్యుడికి అర్ఘ్యం వదిలారు. ధ్యానం ముగిసిన అనంతరం ప్రముఖ తమిళ కవి, తత్వవేత్త తిరువళ్లువర్ విగ్రహానికి మోదీ పూలమాల వేసి, నివాళులర్పించారు. వివేకానంద శిలాస్మారకం పక్కనే చిన్న దీవిపై ఏర్పాటుచేసిన 133 అడుగుల ఎత్తయిన ఈ భారీ విగ్రహం వద్దకు ఆయన పడవలో చేరుకున్నారు. అనంతరం కన్యాకుమారి తీరానికి తిరిగివచ్చారు. సార్వత్రిక ఎన్నికల ప్రచార గడువు ముగిసిన వెంటనే పంజాబ్ నుంచి వెనుదిరిగిన మోదీ.. తమిళనాడులోని భగవతి అమ్మన్ ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం శిలాస్మారకాన్ని చేరుకుని, ధ్యాన పక్రియను ప్రారంభించారు. 131 ఏళ్ల క్రితం స్వామి వివేకానంద కూడా ఇక్కడ ధ్యానం చేశారు. 2019లో ఎన్నికల సమయంలో మోదీ కేదార్‌నాథ్ వద్ద గుహల్లో ధ్యానం చేసిన విషయం తెలిసిందే.

## గ్రూప్-1 ప్రిలిమ్స్ హాల్‌టిక్కెట్లు విడుదల

హైదరాబాద్,జూన్1(పీపుల్స్ మోటివేషన్):

తెలంగాణలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు టీజీపీఎస్సీ ఏర్పాట్లు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా శనివారం హాల్‌టికెట్లను విడుదల చేసింది. జూన్ 9న ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం 1గంట జరిగే ఈ పరీక్ష రాసే అభ్యర్థులు కమిషన్ వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. రాష్ట్రంలో 563 గ్రూప్-1 పోస్టుల భర్తీ కోసం ఫిబ్రవరి 23 నుంచి మార్చి 16 వరకు ఆన్‌లైన్లో దరఖాస్తులు స్వీకరించగా.. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 4.03 లక్షల మందికి పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్న విషయం తెలిసిందే. పరీక్ష రోజు ఉదయం 9గంటల నుంచే పరీక్ష కేంద్రాల్లోకి అభ్యర్థుల్ని అనుమతించనున్నారు. పది దాటితే పరీక్ష కేంద్రం గేట్లు మూసివేస్తామని.. ఆ తర్వాత ఎవరినీ లోపలికి అనుమతించేది లేదని అధికారులు స్పష్టంచేశారు.

## అన్నివర్గాల పోరాటంతోనే తెలంగాణ సాకారం

- గత పదేళ్లుగా నియంతృత్వ పాలన సాగింది
- ఇప్పుడు ప్రజాప్రభుత్వంలో స్వేచ్ఛ లభించింది
- ఆవిర్భావ వేడుకలకు అందరికీ ఆహ్వానం
- కెసిర్‌కు ప్రత్యేకంగా ఆహ్వానం అందించాం
- పరేడ్‌గ్రండ్‌లో ఏర్పాట్లు పరిశీలించిన మంత్రులు

4



## కుబేరుల జాబితాలో టాప్‌లో అదానీ

ఆసియాలోనే అత్యంత సంపన్నుడిగా అదానీ

రెండవ స్థానంలో అంబానీ

న్యూఢిల్లీ,జూన్1(పీపుల్స్ మోటివేషన్): బ్లూమ్ బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం ప్రపంచ టాప్ బిలియనీర్ల జాబితాలో మార్పులు చోటుచేసుకున్నాయి. అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ.. కుబేరుల జాబితాలో టాప్‌లో ఉన్న రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముఖేష్ అంబానీని వెనకకు నెట్టి ప్రథమ స్థానంలో నిలిచారు. గత కొద్ది రోజులుగా స్టాక్ మార్కెట్‌లో ఉన్న అదానీ కంపెనీ షేర్లు భారీగా పెరగడంతో అతడి సంపద పెరిగింది. దీంతో అత్యంత సంపన్నుడిగా అదానీ నిలిచారు. ప్రస్తుతం అదానీ ప్రపంచ సంపన్నుల జాబితాలో 11వ స్థానానికి చేరారు. అదానీ నికర విలువ 111 బిలియన్ డాలర్లు. ముఖేష్ అంబానీ నికర విలువ 109 బిలియన్ డాలర్లు కాగా ఆయన సంపన్నుల జాబితాలో 12వ స్థానంలో నిలిచిపోయారు. సుప్రీం కోర్టు సానుకూల తీర్పు తర్వాత షేర్ల ధర పెరగడంతో అదానీ సంపద విలువ కూడా భారీగా పెరిగింది. గత 24 గంటల్లోనే అదానీ నికర లాభం 5. 44 బిలియన్ డాలర్లకు పైగా పెరిగింది. అత్యధికంగా 2024 సంవత్సరంలో సంపాదిస్తున్న బిలియనీర్లలో గౌతమ్ అదానీ ఒకరు. అదానీ జనవరి 1 2024 నుంచి ఇప్పటి వరకు 26.8 బిలియన్ డాలర్లు సంపాదించారు. కేవలం ఈ ఏడాది ముఖేష్ అంబానీ సంపద 12.7 బిలియన్ డాలర్లు పెరిగింది. 2023 జనవరిలో హిండెన్ బర్గ్ నివేదిక అనంతరం ఏకంగా 34 వంతు సంపద కోల్పోయారు. అదానీకి చెందిన కంపెనీ షేర్ల విలువ భారీగా పడిపోవడంతో భారత్ తో పాటు ప్రపంచ దేశాల సంపన్నల జాబితాలో ఆయన చాలా స్థానాలు కోల్పోయారు. దాదాపు 16 నెలల తర్వాత మళ్లీ ఆసియాలోనే అత్యంత సంపన్నుడిగా నిలిచారు. ట్రేడింగ్ చివరి రోజు శుక్రవారం స్టాక్ మార్కెట్ లో అదానీ గ్రూప్ కంపెనీ షేర్లలో 14 శాతం పెరుగుదల పొందింది. ట్రేడింగ్ మ్మెగిసే సరికి 10 కంపెనీలు లాభాలను ఆర్జించాయి. దీంతో అదానీ పవర్ స్టాక్ భారీ పెరుగుదల నమోదు చేసుకుంది.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# పోస్టల్ బ్యాలెట్లపై వైకాపాకు ఎదురుదెబ్బ

- **ఇసి ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోలేమన్న హైకోర్టు**

**అమరావతి,జూన్1(పీపుల్స్ మోటివేషన్):**

పోస్టల్ బ్యాలెట్ల విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ వైకాపా దాఖలు చేసిన పిటిషన్‌ను ఏపీ హైకోర్టు కొట్టి వేసింది. సీఈసీ ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోలేమని డివిజన్ బెంచ్ స్పష్టం చేసింది. ఏపీలో పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు సమయంలో ఓటరు డిక్లరేషన్‌కు సంబంధించిన 'ఫారం- 13ఏ'పై అటెస్టింగ్ అధికారి పేరు, హోదా, సీలు లేకపోయినా పర్వాలేదు, ఆ అధికారి సంతకం ఉంటే చాలు వాటిని పరిగణనలోకి తీసుకోవాలని స్పష్టం చేస్తూ సీఈసీ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. దీని ఆధారంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈఓ) ఈ నెల 25, 27వ తేదీల్లో జారీ చేసిన మెమోలను సవాలు చేస్తూ వైకాపా ఉన్నత న్యాయస్థానంలో వ్యాజ్యం వేసింది. ఈసీ ఇచ్చిన మార్గదర్శకాలకు భిన్నంగా రాష్ట్ర సీఈఓ జారీ చేసిన ఉత్తర్వులున్నాయన్నారు. పోస్టల్ బ్యాలెట్‌పై అటెస్టేషన్ లేకపోతే వాటిని తిరస్కరించడం తప్ప వేరే మార్గం లేదన్నారు. చెల్లని ఓట్లను పరిగణనలోకి తీసుకోవాలన్నట్లు సీఈఓ ఉత్తర్వులున్నాయన్నారు. మెమోల అమలును నిలుపుదల చేయాలని కోరారు. పిటిషనర్ వాదనలు హైకోర్టు తోసిపుచ్చింది. గతంలో ఇచ్చిన కోర్టు తీర్పులను ప్రస్తావించింది.

## విజయవాడలో అదుపులోకి రాని డయేరియా

**మృతుల సంఖ్య 9కి చేరిక..ఆస్పత్రుల్లో బాధితులు**

**డయేరియాకు కలుషిత నీరే కారణమన్న చంద్రబాబు**

**విజయవాడ,జూన్1(పీపుల్స్ మోటివేషన్):**

విజయవాడ నగరంలోని పలు ప్రాంతాల్లో ప్రబలిన అతిసారం అదుపులోకి రాలేదు. అతిసార లక్షణాలతో మృతి చెందిన వారి సంఖ్య 9కి చేరుకుంది. మొగల్రాజుపురంలో గల్లా కోటేశ్వరరావు(60) అనే వృద్ధుడు వాంతులు, విరేచనాలతో మృతి చెందాడు. ఇప్పటికే డయేరియా లక్షణాలతో మొగల్రాజపురం, పాయకాపురంలో ఎనిమిది మంది మృతి చెందారు. విజయవాడ నగరంలో గత ఐదు రోజుల్లో తొమ్మిది మంది మృత్యువాత పడ్డారు. వందల మంది ఆసుపత్రి పాలయ్యారు. ఒక్క మొగల్రాజపురంలోనే ఇప్పటివరకు ఆరుగురు విరేచనాలతో మృతి చెందారు. పాయకాపురం, అజిత్‌సింగ్ నగర్ ప్రాంతాల్లో వారం వ్యవధిలో ఇద్దరు మహిళలు, ఒక బాలుడు మృతిచెందిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఇంత తీవ్రత ఉన్నా.. వైద్యారోగ్యశాఖ ప్రత్యేక శిబిరాలు పెట్టలేదు. మొగల్రాజపురంలోని సీపీఎం కార్యాలయంలో ఆరు పడకలను ఏర్పాటుచేసి వారి సౌజన్యంతో చికిత్స అందిస్తోంది. దాదాపు 250 మంది రక్తనమూనాలు సేకరించామని చెబుతున్నా.. ఇంతవరకు ఒక్కదాని ఫలితమూ ప్రకటించలేదు.నగరంలో డయేరియా మరణాలు ఆందోళనకరమని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. విజయవాడలో డయేరియాతో వారం రోజుల వ్యవధిలో 9 మంది చనిపోవడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ యంత్రాంగం వెంటనే సమస్యపై దృష్టి పెట్టాలని కోరారు. కలుషిత నీటితో ప్రజల ప్రాణాలు పోయే పరిస్థితి వచ్చిందన్నారు. డయేరియాతో కాకుండా ఇతర అనారోగ్య కారణాలతో వీరంతా చనిపోయారని అధికారులు చెప్పడం సరికాదన్నారు. కలుషిత నీటి గురించి ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులపై అధికారులు స్పందించాలని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని చంద్రబాబు డిమాండ్ చేశారు.

## బిఆర్ఎస్ క్యాండిల్ ర్యాలీ

- **గన్‌పార్క్ వద్ద ప్రారంభించిన కెసిఆర్**

**హైదరాబాద్,జూన్1(పీపుల్స్ మోటివేషన్):**

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. హైదరాబాద్ గన్‌పార్క్ వద్దకు చేరుకున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ క్యాండిల్ ర్యాలీని ప్రారంభించారు. గన్‌పార్క్‌లోని తెలంగాణ అమరవీరుల స్థూపం నుంచి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం ఎదురుగా ఉన్న అమరజ్యోతి వరకు క్యాండిల్ ర్యాలీ కొనసాగనుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, జంట నగరాల పార్టీ శ్రేణులతో భారీ ఎత్తున ఈ కార్యక్రమాన్ని హాజరయ్యారు. ఇదిలావుంటే అంతకుముందు కేసీఆర్ ట్రాఫిక్ జామ్‌లో చిక్కుకున్నారు. శనివారం సాయంత్రం లక్డీకపూల్ వద్ద భారీగా ట్రాఫిక్ స్తంభించింది. గన్‌పార్క్ దగ్గర తన కోసం వేచి చూస్తున్న పార్టీ నేతల వద్దకు బంజారాహిల్స్ నందీనగర్ నుంచి బయల్దేరి వెళ్లగా లక్డీకపూల్ ట్రాఫిక్‌లో ఆయన చిక్కుకున్నారు. దాదాపు అరగంటకుపైగా ఆయన ట్రాఫిక్‌లోనే ఉన్నట్లు తెలుస్తోంది. తెలంగాణ దశాబ్ది ఉత్సావ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి బీఆర్ఎస్ సిద్ధమైంది. 10 ఏళ్లుగా అధికార పార్టీ హోదాలో వేడుకలు నిర్వహించగా.. రాష్ట్రావిర్భావం తరువాత తొలిసారి ప్రతిపక్ష హోదాలో కార్యక్రమం జరుపుతోంది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు క్యాండిల్ ర్యాలీ నిర్వహించనున్నారు. ర్యాలీలో కేసీఆర్ పాల్గొననుండటంతో ఆ పార్టీ శ్రేణులు భారీగా గన్ పార్క్ వద్దకు చేరుకుంటున్నాయి. ఇప్పటికే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, ప్రజాప్రతినిధులు తదితర ముఖ్య నేతలు గన్ పార్క్ వద్దకు చేరుకున్నారు. కేసీఆర్, బీఆర్ఎస్ నేతలు అమరవీరుల స్థూపానికి నివాళి అర్పించనున్నారు. అనంతరం గన్ పార్క్ నుంచి సచివాలయం వద్ద ఉన్న అమరవీరుల స్మారక చిహ్నం వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించ నున్నారు. ఈ కార్యక్రమానికి హాజరుకావడానికి వస్తుండానే కేసీఆర్ లక్డీకపూల్ ట్రాఫిక్‌లో చిక్కుకున్నారు.

## బెంగాల్లో అల్లరి మూకల ఆగడం

**కోల్‌కతా,జూన్1(పీపుల్స్ మోటివేషన్):**

లోక్‌సభ ఎన్నికల చివరి దశ పోలింగ్‌లో భాగంగా దేశంలోని పలు రాష్ట్రాల్లో శనివారం పోలింగ్ జరుగుతోంది. బెంగాల్ జయనగర్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో ఓ అల్లరిమూక పోలింగ్ స్టేషన్‌లోకి చొరబడి, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాన్ని చెరువులో విసిరేసిన ఘటనతో ఉద్రిక్తతలు ఏర్పడ్డాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కుల్తాలీ గ్రామంలో పోలింగ్‌కు ఏర్పాట్లు చేస్తున్న సమయంలో స్థానికులకు, పోలింగ్ ఏజెంట్లకు మధ్య వివాదం చెలరేగింది. బేనిమాధవ్‌పూర్ ఎఫ్‌పి స్కూల్ బూత్‌లోకి ఏజెంట్లను రానీయకుండా కొంతమంది అడ్డుకోవడంతో కలకలం రేగింది. వీరి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. దీంతో ఆగ్రహించిన స్థానికులు బలవంతంగా పోలింగ్ స్టేషన్‌లోకి ప్రవేశించారు. ఓటర్ వెర్గి÷డ్ పేపర్ ఆడిట్ ట్రయల్(÷ఎఖం÷ు)తో కూడిన ఈవీఎంను బయటకు తీసుకెళ్లి చెరువులో పడేశారు. ఘటనపై సెక్టార్ ఆఫీసర్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. 'సెక్టార్ పరిధిలోని మొత్తం ఆరు బూత్‌లలో పోలింగ్ ప్రక్రియ అంతరాయం లేకుండా సాగుతోంది. ఈవీఎంను చెరువులో పడేసిన చోట కొత్త ఈవీఎం, పేపర్లను సెక్టార్ అధికారికి అందించాం' అని పశ్చిమ బెంగాల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ తెలిపారు. మరో ఘటనలో కోల్‌కతాలోని జాదవ్‌పూర్ లోక్‌సభ నియోజకవర్గంలోని భాంగర్‌లోని సతులియా ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తతలు చెలరేగాయి. ఇండియన్ సెక్యులర్ ఫ్రంట్ (ఎ÷ూఈ), సీపీఐ(ఎం) కార్యకర్తల మధ్య వివాదం చోటు చేసుకుంది. అనంతరం ఇరువర్గాలు పరస్పరం బాంబులతో దాడులకు దిగారు. ఈ ఘర్షణలో పలువురు ఐఎస్ఎఫ్ సభ్యులు గాయపడ్డారు. బెంగాల్‌లో లోక్‌సభ ఎన్నికల ఏడో దశ పోలింగ్ ప్రక్రియ ఈరోజు ఉదయం 7 గంటలకు ప్రారంభమైంది. డమ్ డమ్, బరాసత్, బసిరాత్, జయనగర్, మధురాపూర్, డైమండ్ హార్బర్, జాదవ్‌పూర్, కోల్‌కతా దక్షిణ్, కోల్‌కతా ఉత్తర స్థానాల్లో సాయంత్రం 6గంటల వరకు పోలింగ్ కొనసాగుతుంది.

## తెలంగాణ చిహ్నంలో చార్మినార్ తొలగించాల్సిందే

- **మేం ఇందుకు ఎప్పడూ పోరాడుతూనే ఉంటాం**
- **బిజెపి జాతీయ కార్యదర్శి బండి సంజయ్**

**న్యూఢిల్లీ,జూన్1(పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణ రాష్ట్ర చిహ్నంలో చార్మినార్‌ను తొలగించాలని అప్పుడు, ఇప్పుడు తమ పార్టీ పోరాడుతునే ఉందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంగనర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. రాష్ట్ర చిహ్నంలో అమరవీరుల స్థూపం ఉండటం మంచిదని.. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందరి అభిప్రాయం తీసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఢిల్లీ వేదికగా శుక్రవారం బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ... ఉద్యమంలో అసువులు బాసిన అమరులు, ఉద్యమకారులకు ధన్యవాదాలు తెలిపారు. ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీని తెలంగాణ ఉత్సవాలకు ఆహ్వానించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీజేపీ నాయకులకు ఎందుకు ఆహ్వానం ఇవ్వలేదని ప్రశ్నించారు. ఇచ్చిన మాట సోనియా వెనక్కి తీసుకోవడం వల్లే ఆత్మహత్యలు జరిగాయన్నారు. మాజీ సీఎం కేసీఆర్‌ను వెతికి మరి ఆహ్వానం ఇచ్చి ప్రేమ ఒలకబోసిన రేవంత్‌కు , తెలంగాణకు మద్దతిచ్చిన బీజేపీని ఎందుకు వేడుకలకు పిలవడం లేదని నిలదీశారు. సోనియా, కేసీఆర్ ఒకే వేదిక పంచుకునేలా రేవంత్ ఎత్తుగడ వేశారని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్‌లో బయటపడేందుకు కేసీఆర్ , కాంగ్రెస్‌ను అన్ని రకాలా లోబరుచుకున్నారని ఆరోపించారు. ఈ కేసు విషయంలో కేసీఆర్‌కి ఎందుకు నోటీసులు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణలో అధికారులు కేసీఆర్ పేరు చెప్పారని.. మరీ ఎందుకు చర్యలు తీసుకోలేదని నిలదీశారు. కాళేశ్వరం కేసు, ఫోన్ ట్యాపింగ్?పై రేవంత్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. అందుకే ఈ కేసుల దర్యాప్తు సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. కేంద్రం దర్యాప్తు చేస్తే, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అరెస్టు ఎలా జరిగిందో చూశారని అన్నారు. ఏఐసీసీకి తెలంగాణ ఒక ఏటీఎంగా మారిందని విమర్శించారు. నీళ్లు, నిధులు, ఉద్యోగాలను నిర్వీర్యం చేసిన మూర్ఖుడు కేసీఆర్ అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు. తెలంగాణలో అందరి బతుకులను కేసీఆర్ నిర్వీర్యం చేశారని బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రెమాల్ తుఫాన్ బాధిత కుటుంబాలకు పరిహారం

- **ఒక్కో కుటుంబానికి 2 లక్షల చొప్పన చెల్లింపు**

**న్యూఢిల్లీ,జూన్1(పీపుల్స్ మోటివేషన్):**

బంగాళఖాతంలో ఏర్పడిన రెమాల్ తుపాన్ కారణంగా ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు పరిహారం ఇవ్వాలని కేంద్రం నిర్ణయించింది. ఘటనలో చనిపోయిన కుటుంబాలకు రూ.2 లక్షలు ఇస్తామని ప్రధాని మోదీ ప్రకటించారు. తుపాన్ ధాటికి అస్సాం, మణిపూర్, మేఘాలయ, మిజోరాం, త్రిపుర, పశ్చిమ బెంగాల్‌లలో చాలా మంది మరణించారు. వారందరికీ రూ.2 లక్షల పరిహారం అందించనున్నారు. గాయపడిన వారికి రూ. 50 వేలు ఇవ్వాలని నిర్ణయించారు. తుపాను ప్రభావంతో ఈశాన్య రాష్ట్రాలలో 40 మంది మరణించారు. రెండు లక్షల మందికి పైగా నిరాశ్రయులయ్యారు.' రెమల్ తుపాను అస్సాం, మణిపూర్, మేఘాలయ, మిజోరాం, త్రిపుర, పశ్చిమ బెంగాల్‌లపై తీవ్రంగా ప్రభావం చూపింది. మరణించిన వారికి తీవ్ర సంతాపం తెలియజేస్తున్నాను. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని రకాలుగా సహకారం అందిస్తుంది' అని ప్రధాని మోదీ ఎక్స్‌లో పేర్కొన్నారు. రెమల్ తుపాన్ ప్రభావంతో పశ్చిమ బెంగాల్‌లో, కక్‌ద్వీప్, నమ్‌ఖానా, ఫ్రేజర్‌గంజ్‌తో సహా అనేక తీర ప్రాంతాలలో ఆస్తులు, వ్యవసాయ భూములకు నష్టం వాటిల్లింది. దక్షిణ కోస్తా ప్రాంతాల్లోని 24 బ్లాక్‌లు, 79 మున్సిపల్ వార్డుల్లో దాదాపు 15 వేల ఇళ్లు దెబ్బతిన్నాయని అధికారులు చెబుతున్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఇంఫాల్‌లోని అనేక ప్రాంతాలలో భారీ వరదలు సంభవించిన తరువాత రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. నది ఒడ్డున కట్టలు తెగిపోవడంతో వరదలు వచ్చాయి. దీంతో మణిపుర్ ప్రభుత్వం మే 30, 31 తేదీలలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సెలవులను ప్రకటించింది. అత్యవసరమైతే తప్పా ప్రజలు బయటకి రావద్దని హెచ్చరించింది.

## బిజెపి విషపాములాంటిది: కూనంనేని

**గోదావరిఖని,జూన్1(పీపుల్స్ మోటివేషన్):**

కేసీఆర్ ఓడిపోయి తప్పించుకున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. రాషట్‌రాన్ని అడ్డగోలుగా పాలించి అప్‌ఉల్లో ముంచారని మండిపడ్డారు. వీటికి బాధ్యత కెసిఆర్‌దే అన్నారు. గోదావరిఖని ఇల్లందు క్లబ్ లో జరిగిన ఏఐటీయూసీ కేంద్ర కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ బతికి ఉండాలని కోరుకుంటున్నామన్నారు. ప్రభుత్వ లోగో పై బీఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. ప్రజల ఆకాంక్షలు నెరవేరే విధంగా కొత్త ప్రభుత్వం పని చేయాలని సూచించారు. రాష్ట్రంలో ఏ రంగం సంతృప్తి కరంగా లేదన్నారు. పదేండ్లలో సింగరేణిని విచ్చలవిడిగా దోచుకున్నారని ఆరోపించారు. దేశానికి బీజేపీ అత్యంత ప్రమాదకారి అని, ఆ పార్టీ విషపూరితమైన పాము లాంటిదన్నారు. అధికారం కోసం మోదీ ఎంతటికైనా దిగజారుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ గెలుపులో కమ్యూనిస్టు పార్టీ భాగస్వామ్యం ఉందన్నారు. డబ్బులతో పని లేని ఎన్నికలు రావాలని కోరుకుంటున్నామని ఆయన చెప్పారు.

## కూలిన నిర్మాణంలో ఉన్న భవనం

- **స్లాబ్ కూలడంతో తప్పిన ముప్ప**

**హైదరాబాద్,జూన్1(పీపుల్స్ మోటివేషన్):**

నిర్మాణంలో ఉన్న ఓ బిల్డింగ్ స్లాబ్ కుప్పకూలిన ఘటన రంగారెడ్డి జిల్లా మణికొండ మున్సిపాలిటీ పరిధిలో చోటుచేసుకుంది. జూన్ 1వ తేదీ శనివారం పుప్పాల్ గూడలోని అల్కాపూర్ రోడ్డు నెంబర్ 14లో నిర్మాణంలో ఉన్న బిల్డింగ్ స్లాబ్ ఒక్కసారిగా కుప్పకూలింది. స్లాబ్ వేస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో ఎవరకీ ఎటువంటీ గాయాలు కకపోవడంతో తప్పిన పెను ప్రమాదం తప్పింది. బిల్డర్స్ నాసిరకమైన మెటిరియల్ వాడి స్లాబ్ వేస్తుండడంతో జరిగనట్లు తెలుస్తోంది. కుప్పకూలిన స్లాబ్ విడియోలు చిత్రికరించడానికి వెళ్లిన మీడియాపై యాజమాన్యం దాడికి యత్నించింది. ఇక్కడ ఏమీ కాలేదంటూ... ఇరువైపుల రోడ్డును అధికారులు మూసివేశారు. సేఫ్టీ ప్రికాషన్స్ పాటించకుండా కార్మికుల ప్రాణాలతో నిర్మాణ సంస్థలు చెలగాటం ఆడుతున్నాయంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు.

## పివోకె విదేశీ భూభాగం

- **ఇస్లామాబాద్ హై కోర్టులో అంగీకరించిన పాక్**

**ఇస్లామాబాద్,జూన్1(పీపుల్స్ మోటివేషన్):**

పాక్ ఆక్రమిత కశ్మీర్ విదేశీ భూభాగమని పాకిస్థాన్ ప్రభుత్వం ఇస్లామాబాద్ హై కోర్టులో అంగీకరించింది. అక్కడ పాకిస్థాన్ చట్టాలు చెల్లబోవని చెప్పింది. పాత్రికేయుడి కిడ్నాప్ కేసుపై శుక్రవారం విచారణ సందర్భంగా పాకిస్థాన్ అదనపు అటార్నీ జనరల్ ఇస్లామాబాద్ కోర్టులో ఈమేరకు వ్యాఖ్యానించారు. రావల్పిండిలోని తన ఇంట్లో ఉన్న అహ్మద్ ఫర్హాద్ షా అనే పాత్రికేయుడిని పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ సంస్థ మే 15న కిడ్నాప్ చేసింది. దీనిపై ఆయన భార్య అక్కడి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ మోసిన్ అక్తర్ కయాని నేతృత్వంలోని ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపింది. అహ్మద్ ఫర్హాద్‌ను కోర్టు ఎదుట ప్రవేశపెట్టాలని ఆదేశించింది. ప్రభుత్వం తరఫున వాదనలు వినిపించిన అదనపు అటార్నీ జనరల్.. ప్రస్తుతం అహ్మద్ 'పీవోకే'లో పోలీస్ కస్టడీలో ఉన్నట్లు కోర్టుకు తెలిపారు. అది విదేశీ భూభాగమని, అక్కడ ప్రత్యేక రాజ్యాంగం, చట్టాలు ఉంటాయని, పాకిస్థాన్ చట్టాలు చెల్లబోవని చెప్పారు. అందువల్ల అతడిని కోర్టు ఎదుట ప్రవేశపెట్టడం కుదరదని వివరించారు. దీనిపై స్పందించిన జస్టిస్ కయానీ ఒకవేళ పీవోకే విదేశీ భూభాగమైతే.. పాకిస్థాన్ రేంజర్లు, పాక్ మిలటరీ ఎందుకు ఆ ప్రాంతంలోకి చొరబడుతున్నారని చురకలంటించింది. సామన్యులను విచారణ పేరుతో ఇంటెలిజెన్స్ సంస్థలు బలవంతంగా నిర్బంధించడాన్ని న్యాయస్థానం తప్పుబట్టింది. మరోవైపు పాక్ న్యాయవాది వ్యాఖ్యలతో భారత్‌కు మరింత బలం చేకూరినట్లయింది. 'పీవోకే' భారత్‌లో అంతర్భాగమని, అది 1947 నుంచి పాక్ ఆక్రమణలో ఉందని భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జైశంకర్ ఎప్పటికప్పుడు చెబుతూనే ఉన్నారు. పీవోకే ఎప్పటికీ భారత్‌తోనే ఉంటుందని, అది భారత్‌లోనే ఉంటుందని వివిధ సందర్భాల్లో ఆయన నొక్కి చెప్పారు.

# ఘనంగా ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు









**డోన్, జూన్ 01 (పీపుల్స్ మోటివేషన్):-**

డోన్ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున తరలి వచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు.. డోన్ పట్టణంలోని ఎమ్మెస్సార్ స్వగృహం నందు తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి "జన్మదినం" సందర్భంగా... డోన్ నియోజకవర్గం నుండి డోన్, ప్యాపిలి, బేతంచేర్ల పట్టణ, మండలాల నుండి తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున డోన్ పట్టణంలో ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి స్వగృహం నందు వారిని కలిసి జన్మదినశుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా టిడిపి నాయకులు..

1).58 మంది యువత రక్తదానకార్యక్రమం

2). తెలుగుయువత ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి నందు అన్నదాన కార్యక్రమం.

3). ప్రభుత్వ ఆసుపత్రి నందు పెసెంట్ లకు పళు ్ళ, బ్రెడ్ పంపిణీ కార్యక్రమం. నిర్వహించారు.డోన్ నియోజకవర్గంలో పలు చోట్ల ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి జన్మదినం వేడుకలను టిడిపి నాయకులు జరుపుకున్నారు.

# ఘనంగా శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు





**దేవనకొండ, జూన్ 01 (పీపుల్స్ మోటివేషన్):-**

దేవనకొండ క్రాస్ రోడ్డు (టర్నింగ్) నందు శ్రీ ఆంజనేయ దేవాలయంలో శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులుతో దేవాలయం కిటకిటలాడింది భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. డోలులు, సన్నాయిల మధ్య మహిళలు కలశాలతో ఊరేగింపుగా దేవాలయముకు చేరుకున్నారు అర్చకులు శ్రీ ఆంజనేయ స్వామికి పంచామృతాభి అభిషేకం, ఆకుపూజ తదితర ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి వారి ప్రతిమను పల్లకిలో అధిష్ఠించి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. నూతన రథముతో ప్రత్యేకంగా ఆకర్షణీయంగా భక్తులకు ఉత్సాహాన్ని నింపింది. ఈ రథన్ని చూడటానికి భక్తులు వందలాదిగా తరలివచ్చారు వేద పండితుల ఆధ్వర్యంలో భక్తులు రథన్ని లాగారు ఈ రథమును చేయించిన వారు బెన్ని సంజప్ప కుమారులు. రథాన్ని తయారు చేసిన వారు జిల్లా బుడగల పుల్లయ్య ఆచారి మనవాళ్లు శ్రీనివాసాచారి ఈ రథముకు ఖర్చు ఎనిమిది లక్షల రూపాయలు ఖర్చు అయ్యిందని తెలియజేశారు. ఈ రథాన్ని చేయించడానికి గ్రామస్తులు ఎవరికి తోచినంత వాళ్లు చందాలు వేసి ఈ రతాన్ని తయారు చేయించడం జరిగింది ఎన్నో రథాలను చేయించి మాలాంటి కళాకారులను ఆదుకోవాలని పుల్లయ్య ఆచారి తెలియజేశారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, భక్తాదులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



# కొత్త ఎంపిలకు ఎనెక్స్ వద్ద స్వాగతం

**గృహవసతి కల్పించే వరకు వెస్టన్ కోర్టు ఆతిథ్యం**

**న్యూఢిల్లీ,జూన్1(పీపుల్స్ మోటివేషన్):**

పద్దెనిమిదో లోక్‌సభకు కొత్తగా ఎన్నికయ్యే సభ్యులకు స్వాగతం పలికేందుకు పార్లమెంటు హౌస్ ఎనెక్స్ సన్నద్ధమైంది. వారందరికీ అధికారిక నివాసాలు కేటాయించేవరకూ వెస్టన్ కోర్టులో వసతి కల్పించనున్నారు. ఈ మేరకు లోక్‌సభ సెక్రటేరియట్ వివరాలు వెల్లడించింది. ఈ దఫా రిజిస్ట్రేషన్ ఏర్పాట్లను పార్లమెంట్ హౌస్ ఎనెక్స్‌లో చేశారు. గతంలో పాత పార్లమెంట్ హౌస్ భవనంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్త ఎంపీల వసతి ఏర్పాట్లకు అవసరమైతే రాష్ట్ర భవనాలనూ కేటాయించే అవకాశం ఉంది. ఈ నెల నాలుగున లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌ను పరిశీలించి విజేతలైన అభ్యర్థుల వివరాలను సేకరించేందుకు ఓ బృందాన్ని ఏర్పాటు చేశారు.

## భక్తులతో కిటకిటలాడిన మద్దిలేటి నరసింహ స్వామి ఆలయం



**బేతంచర్ల, జూన్ 01 (పీపుల్స్ మోటివేషన్):-**

మండల పరిధిలో ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివారాలలో వెలసిన వైష్ణవ పుణ్యక్షేత్రమైన మద్దిలేటి లక్ష్మి నరసింహ స్వామి ఆలయానికి వైశాఖ మాసం శనివారం సందర్భంగా నాలుగు మూలల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి వేకు జామున నుంచే ఆలయ వర్ణంలో పుష్కరిణిలో పుణ్యా స్నానములు చేసి స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు గోవింద నామ స్మరణాలతో భక్తులతో ఆలయం కిటకిటలు ఆడింది.

## అనాధ శవానికి అంత్యక్రియలు




**బేతంచర్ల, జూన్ 01 (పీపుల్స్ మోటివేషన్):-**

బేతంచెర్ల పట్టణంలోని సరస్వతి శిశుమందిర్ దగ్గరలోని రైల్వే బ్రిడ్జి కింద, సుమారు 50 సం, గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. మృతదేహాన్ని గమనించిన స్థానికులు, పోలీసు వారికి సమాచారం ఇవ్వగా, పోలీసు వారు దర్యాప్తు చేసి, మృతుడు అనాథ అని, మృతుని అంత్యక్రియలు నిర్వహించమని, ఆ నలుగురు స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు వన్నూరు భాషా,ని కోరారు.ఆయన తమ సంస్థ సభ్యుల బృందంతో, స్థానిక స్మశానం వాటికలోమృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు, నాగేశ్వర్ రెడ్డి లక్ష్మీ రాఘవ, యూసుఫ్, అక్బర్, మహేష్, మభాష మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జీవోలను తుంగలో తొక్కుతున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు: ఏఐఎస్ఎఫ్, పి డి ఎస్ యు



**కర్నూలు, జూన్ 01 (పీపుల్స్ మోటివేషన్):-**

ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి : కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేసి అక్రమ అడ్మిషన్లను అరికట్టాలని పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. భాస్కర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమన్న శనివారం డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు అకాడమిక్ ఇయర్ ఇంకా ప్రారంభం కాకపోయినా అక్రమ అడ్మిషన్లు కొనసాగిస్తూ టెక్నో, ఈ టెక్నో, ఒలంపియాడ్, మెడికల్ సీ వో కోర్సులపేరుతో పేద విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేళల్లో ఫీజులు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అక్రమంగా పాఠ్యపుస్తకాలను దుస్తులను అమ్ముతూ విద్యాలయాన్ని వ్యాపార సంస్థగా మారుస్తున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా చాలా ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలు కమర్షియల్ బిల్డింగ్స్ లో అక్రమ అడ్మిషన్లు చేస్తున్న విద్యాశాఖ అధికారులు ఇంకా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో జూన్ 7వ తేదీన విద్యార్థి యువజన ప్రజాసంఘాల ఆధ్వర్యంలోరౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి ప్రవేట్ పాఠశాలలు కార్పొరేట్ కళాశాలలఎదుట ప్రజా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు రమణ, నగర ఉపాధ్యక్షుడు, దామోదర్, ఏఐఎస్ఎఫ్ నాయకులు అజయ్ కుమార్, ప్రేమ్ కుమార్, ఉదయ్ యాదవ్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

# గద్వాల జిల్లాలో.. ఘోర రోడ్డు ప్రమాదం

- లారీని వేగంగా ఢీకొన్న స్కార్పియో
- ఒకే కుటుంబానికి చెందిన నలుగురు దుర్మరణం

**గద్వాల,జూన్1(పీపుల్స్ మోటివేషన్):**

జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి చౌరస్తాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శనివారం తెల్లవారుజామున ఎర్రవల్ల చౌరస్తాలోని పెట్రోల్ పంపు వద్ద జాతీయ రహదారిపై కారు, లారీ ఢీకొన్నాయి. దీంతో కారులో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడికక్కడే మరణించారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను కర్నూలు దవాఖానకు తరలించారు. కర్నూలు జిల్లా ఆళ్లగడ్డ నుంచి హైదరాబాద్ వస్తుండగా ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, ఒక చిన్నారి ఉన్నారని చెప్పారు. అంతా ఒకే కుటుంబానికి చెందినవారని వెల్లడించారు. మృతులను వెంకటేశ్ (కారు డ్రైవర్), భార్య పుష్ప (35), తల్లి లత (55), వెంకటేశ్ చె÷-లెలు కుమారుడు ఆదిత్య (6)గా గుర్తించారు. అతివేగం, నిద్రమత్తు కారణంగానే ప్రమాదం జరిగిందని పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎర్రవల్లి చౌరస్తాలోని పెట్రోల్ పంపు దగ్గర జాతీయ రహదారిపై శనివారం తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అతి వేగంగా వస్తున్న స్కార్పియో వాహనం లారీని ఢీ కొంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన ప్రదేశానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అలాగే క్షతగాత్రులను సమీప ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## అందరికి మంచి జరగాలని ఆంజనేయస్వామికి పూజలు

- ప్రజల బాగుకోరే టీడీపీ ప్రభుత్వం రాబోతుంది
- డాక్టర్. బైరెడ్డి శబరి





**నంద్యాల, జూన్ 01 (పీపుల్స్ మోటివేషన్):-**

ప్రజలందరికి మంచి జరగాలని శ్రీఆంజనేయస్వామికి పూజలు చేశామని, ప్రజల బాగుకోరే టీడీపీ ప్రభుత్వం రాబోతుందని నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్. బైరెడ్డి శబరి అన్నారు. శనివారం నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని పురాతన శ్రీఆంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి ఉత్సవ పూజల్లో డాక్టర్. బైరెడ్డి శబరి పాల్గొని స్వామి వారికీ విశేష పూజలు నిర్వహించారు. శ్రీఆంజనేయస్వామి ఆలయ కమిటీ చైర్మన్ చెన్నా వెంకటేశ్వర్లు బైరెడ్డి శబరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పాలకగా, ఆలయ ప్రధాన అర్చకులు సుబ్బయ్యశర్మ అలంకార శ్రీఆంజనేయస్వామికి, మూలవి రాట్ శ్రీఆంజనేయస్వామికి, ఆలయ ప్రాంగణంలోని శ్రీకోదండరామస్వామి, శ్రీరాఘవేంద్రస్వామి, కోరిన కోర్కెలు తీర్చే బిల్వ వృక్షం, శ్రీచౌడేశ్వరిదేవి అమ్మ వారికి బైరెడ్డి శబరి ప్రత్యేక పూజలు చేశారు. అర్చన, హారతి, విశేష పూజలు చేసి అర్చకులు శబరిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆమె ఆలయ ప్రాంగణంలో మాట్లాడుతూ నంద్యాల జిల్లా ప్రజలు సుభిక్షంగా ఉండేలా శ్రీఆంజనేయస్వామి దీవించాలని హనుమాన్ జయంతి సందర్భంగా విశేష పూజలు చేశామని, రాబోవు టీడీపీ ప్రభుత్వం పేదరికం లేని సమాజం కోసం పనిచేస్తుందన్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం పనిచేస్తుందని, నంద్యాల జిల్లా సమగ్రాభివృద్ధికి టీడీపీ పాలన ఉండబోతుందని శబరి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పూజలలో టీడీపీ నాయకులు నరహరి విశ్వనాథ్ రెడ్డి, ఉప్పరి అజయ్, బొల్లెద్దుల సురేష్, బీజేపీ నాయకులు మేడా మురళీ, ఇమనాథ్, రాధాకృష్ణ, రఘురామ్, చింతలపల్లి వాసు తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాలు, ఎరువుల విక్రయాల్లో నిబంధనలు పాటించాలి

**వీరఘట్టం,జూన్1(పీపుల్స్ మోటివేషన్):**

విత్తనాలు, ఎరువుల విక్రయాల్లో నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని వ్యవసాయశాఖ ఏడీ కె. రత్నకుమారి అన్నారు. స్థానిక రైతుభరోసా కేంద్రం లో శనివారం ఎరువుల దుకాణాల డీలర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. దుకాణాల్లో నిల్వ బోర్డు లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎమ్ఆర్పీకి మించి విత్తనాలు, ఎరువులు విక్రయించకూడదని డీలర్లకు సూచించారు. విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలని చెప్పారు. ఈ సమావేశంలో ఏ వో సౌజన్య పాల్గొన్నారు.

## మహిళను బెదిరించి హోంగార్డ్ అత్యాచారం

**ఫిర్యాదుతో పోలీసుల కేసు నమోదు**

**విజయనగరం,జూన్1(పీపుల్స్ మోటివేషన్):**

రక్షించాల్సిన పోలీసులే.. భక్షకులుగా మారుతున్నారు. కన్ను మిన్ను కానకుండా స్త్రీలపై తమ కామవాంఛ తీర్చుకుంటున్నారు. బైక్‌పై వెళ్తున్న ఓ జంటను పోలీస్ వాహనంలో తన స్నేహితుడితో కలిసి వచ్చిన ఓ హోంగార్డ్ అడ్డగించి, బెదిరించి మహిళను తుప్పల్లోకి తీసుకువెళ్లి లైంగికదాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనపై బాధితురాలు చేసిన ఫిర్యాదు మేరకు దిశ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. విజయనగరం నుంచి కుమిలి వెళ్లే రహదారిలో బైక్‌పై తన కుటుంబసభ్యుడితో కలిసి వెళ్తున్న సుమారు 45 ఏళ్ల వయసు కలిగిన మహిళను చూసిన హోంగార్డ్, అతని స్నేహితుడు పోలీస్ వాహనంపై వాని వెనుక వెళ్లి కుమిలి వెళ్లే రహదారిలో నిర్మానుష్యంగా ఉన్న ప్రాంతం వద్ద బైక్‌ను ఆపారు. అనంతరం బైక్‌పై ఉన్న వ్యక్తిని హోంగార్డ్ బెదిరించి, అక్కడే తన స్నేహితుడిని ఉంచి, మహిళను సమీప పొదల్లోకి తీసుకువెళ్లి లైంగికదాడికి పాల్పడ్డాడు. ఈ మేరకు బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. ఈ ఫిర్యాదుతో దిశ పోలీసులు కేసు నమోదుచేశారు. అయితే లైంగికదాడికి పాల్పడిన హోంగార్డ్ ఎవరనేది ఇంకా నిర్ధారణ కాలేదని, త్వరలోనే వివరాలు వెల్లడిస్తామని దిశ సీఐ నాగేశ్వరరావు తెలిపారు.

## అన్నివర్గాల పోరాటంతోనే తెలంగాణ సాకారం

- గత పదేళ్లుగా నియంతృత్వ పాలన సాగింది
- ఇప్పుడు ప్రజాప్రభుత్వంలో స్వేచ్ఛ లభించింది
- ఆవిర్భావ వేడుకలకు అందరికీ ఆహ్వానం
- కెసిర్‌కు ప్రత్యేకంగా ఆహ్వానం అందించాం
- పరేడ్‌గ్రండ్‌లో ఏర్పాట్లు పరిశీలించిన మంత్రులు

**హైదరాబాద్,జూన్1(పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణ కోసం ఎన్నో వర్గాల ప్రజలు పోరాటం చేశారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. పరేడ్ గ్రౌండ్‌లో తెలంగాణ ఆవిర్భావ వేడుకల ఏర్పాట్లను ఆయన పరిశీలించి మాట్లాడారు. తెలంగాణ వచ్చాక పదేళ్లు నియంతృత్వం కొనసాగిందని విమర్శించారు. ఇప్పుడు ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు. అమర వీరులను స్మరించుకుంటూ ఆవిర్భావ వేడుకలు జరుగుతాయని వివరించారు. రాజకీయాలకు అతీతంగా వేడుకలకు అందరినీ ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ప్రధాని మోదీ ఎన్నోసార్లు తెలంగాణ ఏర్పాటును అవమానించారు. వేడుకలకు సోనియా గాంధీ వస్తారని ఆశిస్తున్నాం. గత ప్రభుత్వం తెలంగాణ వేడుకలకు కాంగ్రెస్ నేతలను ఆహ్వానించలేదు. రాష్ట్ర చిహ్నం రూపకల్పనలో భారాస ప్రభుత్వం ఎవరి అభిప్రాయాలు తీసుకోలేదని పొన్నం ప్రభాకర్ అన్నారు.తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు తమకు గత పదేళ్లలో ఒక్క ఆహ్వాన పత్రిక రాలేదన్నారు. తాము మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కూడా ఆహ్వానం పంపామన్నారు. తెలంగాణకు ఒక గీతం ఉండాలని ప్రజలు మార్పుకోరుకున్నారని చెప్పారు. తెలంగాణ చిహ్నంపై గతంలో ఎవరి అభిప్రాయాలను తీసుకోలేదని.. ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. రాజకీయంగా విమర్శలకు వేదిక కాదని చెప్పారు. ఆవిర్భావ వేడుకల్లో రాష్ట్ర గీతం ఆవిష్కరిస్తామన్నారు. అన్ని రాజకీయ పార్టీలు వేడుకలు జరుపుకోవాలన్నారు. తెలంగాణ అమరులను ప్రధాని నరేంద్ర మోడీ అవమానించారని విమర్శించారు. తల్లిని చంపి బిడ్డను తెచ్చుకున్నారని హేళన చేశారన్నారు. సోనియా తెలంగాణ ఇచ్చిన ప్రదాత.. సోనియా వస్తారనే నమ్మకం ఉందన్నారు. జయ జయహే తెలంగాణ పాట తెలంగాణ సమాజాన్ని సంఘటితం చేసే శక్తిగా అభివర్ణిం చారు మంత్రి జూపల్లి కృష్ణారావు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వందలాది బిడ్డలు ప్రాణాలు అర్పించారని చెప్పారు. గొప్ప తెలంగాణ ఏర్పడాలని అమరవీరులు కోరుకున్నారు. అమరవీరుల ఆకాంక్షలకు భిన్నంగా పాలన కొనసాగుతోందన్నారు.. బీజేపీ, బీఆర్ఎస్ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇకపోతే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంత్రులు పొన్నం, జూపల్లి కృష్ణారావు తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అలుపెరుగని పోరాటాలు, బలిదానాలతో ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని ఈ సందర్భంగా వారు చేసిన సేవలను వారు గుర్తు చేశారు. మంత్రులు వెంట ఎమమెల్యే దానం నాగేందనర్ కూడా ఉన్నారు.

## వాణిజ్య సిలిండర్ల ధరల్లో తగ్గుదల

**19 కిలోల సిలిండర్‌పై రూ.69తగ్గింపు**

**న్యూఢిల్లీ,జూన్1(పీపుల్స్ మోటివేషన్):**

హోటళ్లు, ఇతర వాణిజ్య అవసరాలకు వినియోగించే సిలిండర్ ధర తగ్గింది. అంతర్జాతీయంగా చమురు ధరలు కాస్త దిగిరావడంతో 19 కిలోల సిలిండర్‌పై చమురు విక్రయ సంస్థలు రూ.69 తగ్గించాయి. దీంతో దేశ రాజధాని ఢిల్లీలో దీని ధర రూ. 1676కు చేరింది. హైదరాబాద్‌లో ఈ ధర రూ.1925.5గా ఉంది. వాణిజ్య సిలిండర్ ధర ను తగ్గించడం వరుసగా ఇది మూడోసారి కావడం గమనార్హం. అంతకుముందు ఏప్రిల్ 1న రూ.30.5, మే ఒకటో తేదీన రూ.19 మేర తగ్గించారు. మరోవైపు, గృహ వినియోగ సిలిండర్ ధరలో మాత్రం ఈసారి కూడా ఎలాంటి మార్పు లేదు. 14.2 కిలోల సిలిండర్ ధర ఢిల్లీలో రూ.803, హైదరాబాద్‌లో రూ.855 వద్ద స్థిరంగా కొనసాగుతోంది. అటు పెట్రోల్, డీజిల్ ధరలనూ సవరించలేదు. అటు ఏవియేషన్ టర్బైన్ ఫ్యుయల్ ధరలను కూడా చమురు సంస్థలు 6.5శాతం తగ్గించాయి. దీంతో దేశ రాజధానిలో కిలో లీటరు విమాన ఇంధన ధర రూ.6,673.87 తగ్గి రూ.94,969.01కి దిగొచ్చింది. మే 1న దీని ధరను స్వల్పంగా రూ.749.25 పెంచారు. అంతర్జాతీయ మార్కెట్లోని హెచ్చుతగ్గులకు అనుగుణంగా దేశీయంగానూ కంపెనీలు ప్రతినెలా పలు ఇంధన ధరలను సవరిస్తుంటాయి. స్థానిక పన్నులను బట్టి రాష్ట్రాల్లో వీటి ధరలు వేర్వేరుగా ఉంటాయి.

## పొట్లపాడు గ్రామం నందు అంగరంగ వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు







**దేవనకొండ, జూన్ 01 (పీపుల్స్ మోటివేషన్):-**

శ్రీశ్రీశ్రీ లక్ష్మీ చెన్నకేశవ ఆంజనేయస్వామి వార్ల రథోత్సవ 15వ తిరునాల పొట్లపాడు గ్రామం నందు చుట్టుపక్కల గ్రామాల ప్రజలతో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఉదయం వేద పండితులచే హెూమం, నవగ్రహాల పూజ నిర్వహించి మధ్యాహ్నాం అన్న దాన కార్యక్రమం, సాయంత్రం రథోత్సవ కార్యక్రమం కన్నుల పండుగగా చుట్ట పక్కల గ్రామాల వేలమంది ప్రజలతో అంగరంగ వైభవంగా జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో కన్నుల పండుగగా జరిగింది. వలస వెళ్ళిన గ్రామ ప్రజలు కుటుంబ సభ్యులతో విచ్చేసి స్వామి వారి దర్శనం చేసుకున్నారు, కరువు పోయి అందరూ సంతోషంగా ఉండాలి అని వేడుకున్నారు. కార్యక్రమంలో రథోత్సవ సేవ ధర్మ కర్త హనుమంతు నాయుడు, క్రాంతి నాయుడు, స్రవంతి, అన్నదాన సేవ డాక్టర్ విక్రమ్ నాయుడు, డాక్టర్ నేత్ర, ధనుంజయ, శంకర్, జయవీర, సూరి తదితరులు పాల్గొన్నారు.

## పవన్ గెలుపు కోరుతూ మోకాళ్లపై తిరుపతి కొండకు

**కాకినాడ,జూన్1(పీపుల్స్ మోటివేషన్):**

ఎన్నికల్లో పవన్‌కల్యాణ్ గెలవాలని కోరుతూ తూర్పుగోదావరికి చెందిన ఓ యువతి మోకాళ్లపై తిరుపతి మెట్లు ఎక్కారు. వివరాల్లోకి వెళ్తే.. ఉండ్రాజవరానికి చెందిన పసుపులేటి దుర్గా రామలక్ష్మి స్థానికంగా ఆర్ఎంపీ వైద్యం చేస్తుంటారు. పవన్ అంటే చాలా అభిమానం. పవన్‌కల్యాణ్ గెలవాలని తిరుమల వెంకటేశ్వరస్వామికి మొక్కుకున్నారు. అందులో భాగంగా మే 25న సుమారు 450 మెట్లు మోకాళ్లపై ఎక్కినట్లు శుక్రవారం ఆమె తెలిపారు. పార్టీలతో తనకు సంబంధం లేదని, కేవలం పవన్‌పై ఉన్న అమితమైన అభిమానంతోనే మెట్లు ఎక్కినట్లు వివరించారు. పిఠాపురం నుంచి పోటీ చేస్తున్న ఆయన అత్యధిక మెజార్టీతో కచ్చితంగా విజయం సాధిస్తారని దీమా వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు వెంకటేశ్వరరావు, భవానీల అనుమతితో తిరుమల వెళ్లి మొక్కు తీర్చుకున్నట్లు వివరించారు.

## కారులో తరలిస్తున్న కోటిన్నర స్వాధీనం

**కడప,జూన్1(పీపుల్స్ మోటివేషన్):**

వైఎస్సార్ జిల్లా చింతకొమ్మదిన్నె మండలం జయరాజ్ గార్డెన్స్ సమీపంలోని చెక్‌పోస్టు వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహించారు. కారులో తరలిస్తున్న రూ.1.5 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. ప్రొద్దుటూరుకు చెందిన తిరుమలయ్య అనే బంగారు వ్యాపారి నగదును చెన్నైకి తరలిస్తున్నట్లు గుర్తించారు. ఎలాంటి బిల్లులు లేకపోవడంతో ఆయన వద్ద ఉన్న నగదును స్వాధీనం చేసుకుని ఐటీ అధికారులకు అప్పగించారు. ఈ ఘటనపై డీఎస్పీ బృందం దర్యాప్తు చేస్తోంది.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆదివారం । జూన్ । 2 । 2024



# లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్‌నకు ఏర్పాట్లు

- **కౌంటింగ్ కేంద్రాల దగ్గర సీసీ కెమారాలతో నిఘా**
- **కౌంటింగ్ కేంద్రాల వరకు నాలుగంచెల భద్రత**
- **ఎలక్ట్రానిక్ పరకరాలు, సెల్‌ఫోన్లకు అనుమతి లేదు**
- **లెక్కింపు కోసం పదివేల మంది సిబ్బంది వినియోగం**
- **మీడియా సమావేశంలో వివరాలు తెలిపిన వికాస్ రాజ్**

హైదరాబాద్,జూన్1(పీపుల్స్ మోటివేషన్):

తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్‌నకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు సీఈవో వికాస్‌రాజ్ తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల దగ్గర సీసీ కెమారాలతో నిఘా ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణలో 17 లోక్‌సభ నియోజకవర్గాలకు.. కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి మే 13న ఎన్నికలు నిర్వహించగా... జూన్ 4న కౌంటింగ్ జరగనుంది. జూన్ 4న ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. కౌంటింగ్ కేంద్రంలోకి ప్రవేశించే ఏజంట్లకు సెల్‌ఫోన్ లకు అనుమతి లేదన్నారు.కౌంటింగ్ కేంద్రాల వద్ద నాలుగు అంచెల భద్రత ఉంటుందని వికాస్‌రాజ్ తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కౌంటింగ్ కేంద్రంలో ఉండే ఏజెంట్లు, సిబ్బంది సెల్‌ఫోన్లు వినియోగించేందుకు అనుమతిలేదని స్పష్టం చేశారు. కౌంటింగ్ కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లవద్దని సూచించారు. స్ట్రాంగ్ రూమ్ నుంచి లెక్కింపు కేంద్రం వరకు పటిష్ఠ భద్రత ఉంటుందన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ప్రతి మూల కవర్ చేసేలా సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల కమిషన్ నియమాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కౌంటింగ్ కేంద్రాల దగ్గర నాలుగంచల భద్రతతో పాటు 144 సెక్షన్ విధించినట్లు వికాస్‌రాజ్ తెలిపారు. ఉదయం 6 గంటలకు, ఏజెంట్లు ..ఉదయం 7 గంటలకల్లా తమకు కేటాయించిన కేంద్రాలకు చేరుకోవాల్సి ఉంటుంది. మొదట పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు జరుగుతుందన్నారు. పోస్టల్ ? బ్యాలెట్ ను లెక్కించేందుకు 19 కౌంటింగ్ కేంద్రాలు,276 టేబుల్స్ ఏర్పాటు చేశారు. అలాగే 135 స్కానింగ్ సెంటర్లు ఏర్పాటు చేశారు. మొత్తం తెలంగాణ వ్యాప్తంగా 34 కేంద్రాల్లో కౌంటింగ్ జరుగుతుంది. మూడు చోట్ల 24 రౌండ్లు ఉన్నాయన్నారు. యాకుత్‌పుర, చొప్పదండి, దేవరకొండలో 24 రౌండ్లలో కౌంటింగ్ పూర్తవుతుందన్నారు. ఆర్మూర్ , భద్రాచలం, అశ్వారావుపేటలో 13 రౌండ్లు ఉంటాయన్నారు. మధ్యాహ్నం 3 గంటలలోపు కౌంటింగ్ పూర్తిఅయ్యే అవకాశం ఉందని వికాస్‌రాజ్ తెలిపారు. సర్వీసు ఓటర్ల కోసం కేటాయించిన ఇటిపిబి ఓట్ల లెక్కింపు కూడా, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కేంద్రాల్లోనే నిర్వహిస్తారు. వీటికోసం వేరేగా టేబుళ్లను ఏర్పాటు చేశారు. వివి ప్యాట్ స్లిప్పుల లెక్కింపు కోసం ఇవిఎం ఓట్ల లెక్కింపు కేంద్రాల్లోనే ప్రత్యేక క్యాబిన్‌లను ఏర్పాటు చేశారు. ఫలితాలను ప్రకటించడానికి ప్రతీ లెక్కింపు కేంద్రంలో బోర్డులను ఏర్పాటు చేశారు. కౌంటింగ్ కేంద్రాలవద్ద నాలుగంచెల భద్రతా వ్యవస్థను, బారికేడింగ్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతీచోటా తనిఖీలు నిర్వహిస్తారు. పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు కోసం 276 టేబుళ్లు ప్రత్యేకంగా ఉంటాయన్నారు. జూన్ 4న ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్లు, 8.30 గంటలకు ఈవీఎంలలో ఓట్ల లెక్కింపు ప్రారంభం అవుతుందని తెలిపారు. మూడు అసెంబ్లీ సెగ్మెంట్లలో అత్యధికంగా 24 రౌండ్లలో, అత్యల్పంగా 13 రౌండ్లలో లెక్కింపు ఉంటుందన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో 2,400 మందికి పైగా మైక్రో అబ్జర్వర్లు ఉంటారని వికాస్‌రాజ్ తెలిపారు. ఓట్ల లెక్కింపులో దాదాపు 10వేల మంది సిబ్బంది పాల్గొంటారని వివరించారు.

## తిరోగమన దిశలో కాంగ్రెస్ పాలన

- **అభివృద్ధిని పక్కదారి పట్టిస్తున్న ప్రభుత్వం**
- **తెలంగాణ ఆవిర్భావం కాంగ్రెస్ దయాభిక్ష కాదు**
- **తొలి,మలి దశల్లో పోరాడి సాధించిన ఘన చరిత్ర**
- **తెలంగాణ ఉద్యమాన్ని రక్తసిక్తం చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది**
- **అందుకే మీరు నిర్వహించే ఉత్సవాల్లో మేము పాల్గొనం**
- **సిఎం రేవంత్ రెడ్డికి మాజీ సిఎం కెసిఆర్ బహిరంగ లేఖ**

హైదరాబాద్,జూన్1(పీపుల్స్ మోటివేషన్):

తెలంగాణ అభివృద్ధి తిరోగమన దిశలో సాగిస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించే తెలంగాణ దశాబ్ది అవతరణ ఉత్సవాల్లో పాల్గనరాదని నిర్ణయించినట్లు మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ స్పష్టం చేశారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి భారాస అధినేత కేసీఆర్ 22 పేజీల సుదీర్ఘ లేఖ రాశారు. రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలకు రావాలని ఆహ్వానం పంపిన నేపథ్యంలో ప్రజల పక్షాన బహిరంగ లేఖ రాస్తున్నట్టు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ సుదీర్ఘ ప్రజా పోరాట ఫలితం.. అమరుల త్యాగాల పర్యవసానం. కానీ, కాంగ్రెస్ దయాభిక్షగా మీరు చేస్తున్న ప్రచారాన్ని నిరసిస్తున్నాను. 1969 నుంచి ఐదు దశాబ్దాలు, భిన్నదశలలో, భిన్నమార్గాలలో ఉద్యమ ప్రస్థానం సాగింది. తెలంగాణ ఉద్యమాన్ని కాంగ్రెస్ రక్తసిక్తం చేసిందనేది మీరు దాచేస్తే దాగని సత్యం. 1952 ముల్కీ ఉద్యమంలో సిటీ కాలేజీ విద్యార్థులపై కాల్పులు జరిపి నలుగురు విద్యార్థుల ప్రాణాలు పొట్టన పెట్టుకున్నది ఆదిగా.. కాంగ్రెస్ క్రూర చరిత్ర కొనసాగింది. తెలంగాణ దశాబ్ది ఉత్సవం ఒక ఉద్విగ్న, ఉత్తేజకరమైన సందర్భమే. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని తిరోగమన దిశగా తీసుకుపోతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతోన్న నేపథ్యంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉత్సవాల్లో కేసీఆర్ పాల్గొనడం సమంజసం కాదని భారాస, తెలంగాణ వాదుల అభిప్రాయంగా ఉందని కేసీఆర్ లేఖలో పేర్కొన్నారు. అందుకే రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే వేడుకల్లో బీఆర్ఎస్ పాల్గొనడం లేదని వెల్లడించారు. తెలంగాణ అస్తిత్వాన్ని అవమానిస్తున్న కాంగ్రెస్ పోకడలను నిరసిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర అవతరణ సుదీర్ఘ ప్రజా పోరాట ఫలితమని, అమరుల త్యాగాల పర్యవసానమనీ కాకుండా.. కాంగ్రెస్ దయాభిక్షగా ప్రచారం చేస్తున్న ఆ పార్టీ భావ దారిద్ర్యాన్ని నిరసిస్తున్నానని చెప్పారు. ఇకనైనా వైఖరిని మార్చుకుని సంక్షేమానికి పాటుపడాలని సూచించారు. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో 369 మంది ముక్కుపచ్చలారని యువకులను కాల్చి చంపిన కాంగ్రెస్ దమననీతికి సాక్ష్యమే గన్‌పార్క్ అమరవీరుల స్థూపమని కేసీఆర్ తెలిపారు. ఆ స్థూపాన్ని కూడా ఆవిష్కరించుకోనివ్వకుండా అడ్డుపడిన కాంగ్రెస్ కర్కశత్వం తెలంగాణ చరిత్ర పుటల్లో నిలబడిపోయిందని అన్నారు. మలిదశ ఉద్యమంలోనూ వందలాది మంది యువకుల ప్రాణాలను బలిగొన్న పాపం నిశ్చయంగా కాంగ్రెస్ పార్టీదే అని తెలిపారు. తెలంగాణకు కాంగ్రెస్ చేసిన అన్యాయాన్ని సరిదిద్దడానికి జరిగిన చారిత్రాత్మక ప్రయత్నమే టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం అని చెప్పారు. పార్లమెంటరీ రాజకీయ పంథాలో, శాంతియుత మార్గంలో తెలంగాణ సాధన లక్ష్యంగా టీఆర్ఎస్ ఏర్పడటం తెలంగాణ ఉద్యమంలో మేలుమలుపు అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపైనా ఆ లేఖలో కేసీఆర్ అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు జై తెలంగాణ అనే నినాదాన్ని పలకలేదని.. తెలంగాణ ప్రజలకు ప్రాణ సమానమైన జై తెలంగాణ నినాదాన్ని నోటినిండా పలకలేని మీ మానసిక వైకల్యాన్ని ప్రజలు ఆక్షేపిస్తున్నారని తెలిపారు. ఇక ముందైనా తెలంగాణ వ్యతిరేక మానసికత నుంచి బయటపడి జై తెలంగాణ అని నినదించే వివేకాన్ని తెలంగాణ సమాజం మీ నుంచి కోరుకుంటుందని చెప్పారు. ముఖ్యమంత్రి అయ్యి ఆరు నెలలవుతున్నా ఇప్పటివరకు తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని సందర్శించకుండా, శ్రద్ధాంజలి ఘటించకుండా తెలంగాణ మనోభావాలను తీవ్రంగా గాయపరిచారని అన్నారు. మీ ప్రవర్తనతో, మీ పార్టీ ప్రవర్తనతో కాంగ్రెస్ ఇప్పటికీ మారలేదు.. ఇక మారదు.. ఇక ముందు మారే అవకాశం లేదని స్పష్టమవుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని తిరోగమన దిశగా తీసుకుపోతున్నది ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉత్సవాల్లో కేసీఆర్ పాల్గొనడం సమంజసం కాదని.. బీఆర్ఎస్ పార్టీతో సహా ఉద్యమకారులు, తెలంగాణ వాదులు అభిప్రాయంగా ఉందని కేసీఆర్ అన్నారు. తెలంగాణ అస్తిత్వాన్ని అవమానిస్తున్న మీ వికృత పోకడలను నిరసిస్తూ.. మీరు నిర్వహించే దశాబ్ది ఉత్సవాల్లో బీఆర్ఎస్ పాల్గొనడం లేదని తెలియజేయడానికి విచారిస్తున్నామని అన్నారు. ఇక ముందైనా ఇటువంటి వైఖరిని మానుకొని నిజమైన ప్రగతి కోసం, సంక్షేమం కోసం ప్రయత్నిస్తారని, ఎన్నికల వాగ్దానాలన్నీ త్వరగానే నెరవేరుస్తారనీ ప్రజల మన్ననలు పొందుతారని ఆశిస్తున్నామని లేఖలో పేర్కొన్నారు.

## అరవింద్ కేజ్రీవాల్‌కు దక్కని ఊరట..

**మళ్లీ తీహార్ జైలుకు వెళ్లనున్న కేజ్రీవాల్**

న్యూఢిల్లీ,జూన్1(పీపుల్స్ మోటివేషన్):



ఢిల్లీ మద్యం పాలసీకి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో అరెస్ట్ అయ్యి మధ్యంతర బెయిల్ మీద బయటకు వచ్చిన అరవింద్ కేజ్రీవాల్ మళ్లీ తీహార్ జైలుకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. కేజ్రీవాల్ తరఫున ఆమ్ ఆద్మీ పార్టీ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై రౌస్ అవెన్యూ కోర్టు శనివారం తీర్పు రిజర్వ్ చేసింది. కాగా జూన్ 5న తీర్పును వెలువరించనుంది రూస్ అవెన్యూ కోర్టు. దీంతో కేజ్రీవాల్ ఆదివారం(జూన్ 2) తిరిగి తీహార్ జైలుకు వెళ్లవలసి ఉంటుంది. వైద్య కారణాలతో వారం రోజుల పాటు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కోర్టును ఆశ్రయించింది. అయితే అరవింద్ కేజ్రీవాల్ చేసిన దరఖాస్తును ఈడీ వ్యతిరేకించింది. అతని ఆరోగ్యం కుదురుగానే ఉందని.. ఢిల్లీ సీఎం తన ఆరోగ్యంపై తప్పుడు ప్రకటనలు చేశారని దర్యాప్తు సంస్థ పేర్కొంది. ఏదైనా వైద్య పరీక్షలు అవసరమైతే అరవింద్ కేజ్రీవాల్‌ను ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ (ఎయిమ్స్) లేదా ఇతర ఆసుపత్రికి తీసుకువెళతామని కూడా దర్యాప్తు సంస్థ స్పష్టం చేసింది. లోక్‌సభ ఎన్నికల ప్రచారం కోసం అరవింద్ కేజ్రీవాల్‌కు గతంలో సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఈ గడువు జూన్ 1న ముగుస్తుంది. జూన్ 2న (ఆదివారం) ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ తీహార్ జైలు అధికారుల ముందు లొంగిపోవాల్సి ఉంటుంది. వైద్య పరీక్షల కోసం తన మధ్యంతర బెయిల్‌ను ఏడు రోజుల పాటు పొడిగించాలన్న అభ్యర్థనను అత్యవసరంగా జాబితా చేయడానికి సుప్రీంకోర్టు రిజిస్ట్రీ నిరాకరించడంతో ఆప్ చీఫ్ ఢిల్లీ కోర్టును ఆశ్రయించారు. అరవింద్ కేజ్రీవాల్‌కు ట్రయల్ కోర్టు నుంచి రెగ్యులర్ బెయిల్ పొందే అవకాశం ఉన్నందున, అతని అభ్యర్థనను స్వీకరించబోమని కోర్టు స్పష్టం చేసింది. కాగా అరవింద్ కేజ్రీవాల్..ఆప్ అధినేత, ఢిల్లీ సీఎం..ఇప్పుడు కొత్తగా వచ్చి చేరిన మరో ట్యాగ్.. ఢిల్లీ లిక్కర్ స్కామ్ సూత్రధారుల్లో ఒకరని. ఆయన మాట, ఆయన తీరు మొదటి నుంచి కాస్త కన్ఫ్యూజన్‌ను క్రియేట్ చేస్తుంటాయి. ఫర్ ఎగ్జాంపుల్.. ఆయన జైల్లో ఉన్నన్ని రోజులు చెప్పిన మాటలు జైలు నుంచి బయటికి వచ్చాక చెప్పిన మాటలు. ఇక జైల్లో లొంగిపోవడానికి కొన్ని గంటల ముందు చెప్పిన మాటలు అస్సలు సంబంధం లేకుండా ఉన్నాయి.ఇన్నాళ్ల పాటు బీజేపీపై నిప్పులు చెరిగిన ఆ గొంతులో మళ్లీ సింపతి రాగం వినిపిస్తోంది. ఇన్నాళ్ల పాటు కాళ్లకు చక్రాలు కట్టుకొని పరుగులు పెట్టిన ఆ మనిషి ఇప్పుడు మళ్లీ తన ఆరోగ్య సమస్యలను ఏకరువు పెడుతున్నారు. జైలు నుంచి మళ్లీ బయటికి ప్రాణాలతో వస్తానో రానో అంటున్నారు. తాను లేకపోయినా ప్రజలకు అన్ని అందుతాయంటూ ఆయన ప్రభుత్వ పథకాల పేర్లన్నంటిని ప్రజలకు గుర్తు చేస్తున్నారు. ఆఫ్‌కోర్స్ మరికొన్ని గంటల్లో పోలింగ్ ఉందనుకోండి.. ఇన్‌డైరెక్ట్‌గా ప్రజలకు గుర్తు చేశారేమో.. ఇక ఆఖర్లో ఆయన చెప్పేదేంటి అంటే.. ప్రజల మద్ధతుంటే త్వరలోనే బయటికి వస్తానంటున్నారు కేజ్రీవాల్ ఇంకో ఇంట్రెస్టింగ్ విషయం ఉంది కేజ్రీవాల్ ఇష్యూలో.. కేజ్రీవాల్ తన బెయిల్‌ను ఎక్స్‌టెండ్ చేయాలంటూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దానికి ఆయన చెప్పిన రీజన్ ఏంటంటే.. కొన్ని మెడికల్ టెస్ట్‌లు చేయించుకోవాలి.. నా ఆరోగ్యం అస్సలు బాగా లేదన్నారు. బట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వెంటనే కౌంటర్ వేసింది. అనారోగ్యంగా ఉంటే ప్రచారం ఎలా చేశారు? ఇన్ని రోజులు లేని అనారోగ్యం ఇప్పుడే ఎందుకు వచ్చింది? ఇలా ప్రశ్నలు వేసింది. దీంతో సీన్ రివర్సైంది. కేజ్రీవాల్ లెటెస్ట్ వీడియోలో తన బరువును కూడా మెన్షన్ చేశారు. జైలులో ఉన్న సమయంలో 6 కేజీల బరువు తగ్గానన్నారు. బట్ దీనిపై కూడా పెద్ద రాద్ధాంతమే జరుగుతోంది. జైలులో ఉన్న సమయంలో కూడా ఆయన బరువులో పెద్ద మార్పేమి లేదన్న ప్రచారం జరుగుతోంది. కేజ్రీవాల్ లాంటి వ్యక్తులు కూడా ఇలాంటి చిల్లర రాజకీయం చేయడమేంటన్న చర్చ సాగుతోంది.

## మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లితో ప్రాణభయం

- **ఆధారులు ఉన్నా బెయిల్ ఇవ్వడంతో తిరగలేని పరిస్థితి**
- **అరెస్టు మినహాయింపు ఆదేశాలు రద్దు చేయండి**
- **సుప్రీంను ఆశ్రయించిన బాధితుడు శేషగిరి రావు**

అమరావతి,జూన్1(పీపుల్స్ మోటివేషన్):

మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి బాధితుడు, పాల్వాయి గేటు తెదేపా పోలింగ్ ఏజెంట్ నంబూరి శేషగిరిరావు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. తనకు ప్రాణహాని ఉందని కోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. పిన్నెల్లికి హైకోర్టు ఇచ్చిన అరెస్టు మినహాయింపు ఆదేశాలు రద్దు చేయాలని అందులో కోరాడు. శేషగిరి రావు దాఖలు చేసిన రెండు పిటిషన్లపై సుప్రీంకోర్టు సోమవారం విచారణ చేపట్టనుంది. ఈవీఎం ధ్వంసం చేసిన ఘటనలో తనపై దాడి చేశారని వివరించాడు. కౌంటింగ్ రోజు కూడా హింసకు పాల్పడే ప్రమాదం ఉందని పేర్కొన్నాడు. ఈవీఎం ధ్వంసం చేసిన ఘటనపై శేషగిరిరావు మరో పిటిషన్ దాఖలు చేశాడు. ఆధారాలున్నా ఎమ్మెల్యే పేరు, అనుచరుల పేర్లు లేకుండా కేసు పెట్టారని.. గుర్తు తెలియని వ్యక్తులంటూ ఎమ్మెల్యేకు అనుకూలంగా వ్యవహరించారని పిటిషన్‌లో పేర్కొన్నాడు. ఈ అంశాలన్నీ హైకోర్టు పరిగణనలోకి తీసుకోకుండా ముందస్తు బెయిల్ ఇచ్చిందని వివరించాడు. తీవ్ర ఘటనలైనా బెయిల్ మంజూరు ఆందోళన కలిగిస్తోందని.. మాచర్ల నియోజకవర్గంలో ప్రతిపక్షాలు స్వేచ్ఛగా తిరిగే పరిస్థితి లేదన్నాడు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని అరెస్ట్ చేయాల్సిందేనని.. పోలీసులకు ఆదేశించాలంటూ బాధితుడు నంబూరి శేషగిరిరావు సుప్రీంకోర్టును కోరారు. పిన్నెల్లి నుంచి తనకు ప్రాణహాని ఉందని, హైకోర్టు ఇచ్చిన అరెస్టు మినహాయింపు ఆదేశాలను రద్దు చేయాలని కోరారు. మే 13వ తేదీన జరిగిన పోలింగ్ రోజు ఈవీఎం ధ్వంసం చేశారని, తనపై దాడి చేశారని బాధితుడు శేషగిరిరావు పేర్కొన్నారు. ఈవీఎం పగలకొట్టిన ఘటనలో ఈనెల 6వ తేదీ వరకు పిన్నెల్లిని అరెస్టు చేయవద్దని హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు కొట్టివేయాలని శేషగిరిరావు విజ్ఞప్తి చేశారు. పోలింగ్ రోజు హింసకు పాల్పడిన ఎమ్మెల్యే.. కౌంటింగ్ రోజు కూడా పాల్పడే ప్రమాదం ఉందని బాధితుడు శేషగిరిరావు ఆందోళన వ్యక్తం చేసారు. ఈవీఎంను పగలకొట్టిన ఘటనలో పక్కా సాక్ష్యాలు ఉన్నా, సీసీటీవీ రికార్డు ఉన్నా... స్థానిక వీఆర్వో, ఎమ్మెల్యే పేరు, ఆయన అనుచరుల పేర్లు కూడా లేకుండా కేసు పెట్టారని సుప్రీంకోర్టుకు తెలిపారు. హత్యాయత్నం, ఈవీఎం పగలకొట్టిన ఘటనలు రెండూ తీవ్రమైనవి అయినా... బెయిల్ మంజూరు చేయడం ఆందోళన కలిగిస్తున్నాయని బాధితుడు శేషగిరిరావు తన పిటిషన్లలో పేర్కొన్నారు. ఎమ్మెల్యే పిన్నెల్లి నుంచి తనకు ప్రాణహాని ఉన్నందున... భద్రత కల్పించాలని, రెండు కేసుల్లో ఇచ్చిన అరెస్టు మినహాయింపును రద్దు చేయాలని ధర్మాసనానికి విజ్ఞప్తి చేశారు. పిన్నెల్లి స్వయంగా... కౌంటింగ్ దగ్గర ఉంటే మళ్ళీ హింస ప్రజ్వరిల్లే ప్రమాదం ఉందని శేషగిరిరావు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఒక భయానక వాతావరణం నెలకొని ఉందని, పిన్నెల్లి బయట ఉంటే.. అది ఇంకా పెరిగే ప్రమాదం ఉందని బాధితుడు శేషగిరిరావు అన్నారు. కౌంటింగ్ రోజు పిన్నెల్లి బయట ఉంటే ఆరోజు మాచర్ల అంతా హింసాత్మక ఘటనలతో అట్టుడికే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

## పిల్లల టాయ్స్..లంచ్ బాక్సుల్లో డ్రగ్స్

**అహ్మదాబాద్‌లో పట్టుకున్న పోలీసులు**

అహ్మదాబాద్,జూన్1(పీపుల్స్ మోటివేషన్):

డ్రగ్స్‌ను సరఫరా చేసేందుకు స్మగ్లర్లు వినూత్న రీతిలో ఆలోచిస్తున్నారు. డబ్బుల కోసం ఎంతటి సాహసానికైనా వెనుకాడటం లేదు. అయితే.. ఈసారి స్మగర్లు చిన్న పిల్లల లంచ్ బాక్స్ లో డ్రగ్స్ ను సరఫరా చేసేందుకు సిద్ధమయ్యారు. కానీ.. ఆ బాక్స్ కస్టమ్ అధికారుల కంటపడింది. అందులో ఏముందోనని తెరిచి చూడగా.. రూ. కోటి కంటే ఎక్కువ విలువ చేసే డ్రగ్స్ లభ్యమైంది. శనివారం అహ్మదాబాద్‌లో చిన్నారుల బొమ్మలు, చా÷–లకెట్లు, లంచ్ బాక్స్‌లు, క్యాండీ విటమిన్‌లలో దాచి ఉంచిన రూ. 1.15 కోట్ల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఒక స్మగ్లర్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విదేశాల నుంచి వచ్చిన వారి నుంచి సుమారు రూ.కోటికిపైగా విలువైన డ్రగ్స్‌ను కస్టమ్స్ అధికారులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. అహ్మదాబాద్ క్రైమ్ బ్రాంచ్‌తోపాటు కస్టమ్స్, ఎక్సైజ్ శాఖ అధికారులు సంయుక్త ఆపరేషన్ చేపట్టారు. ఈ ఆపరేషన్‌లో చిన్నారుల ఆట బొమ్మలు, చాక్లెట్లు, లంచ్ బాక్స్‌లు, క్యాండీ విటమిన్‌లల్లో దాచి అక్రమంగా తరలిస్తున్న సుమారు రూ.1.15 కోట్ల విలువైన డ్రగ్స్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి ఒకరిని అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.

## కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్‌పై తీర్పు

**నేడు తీహార్ జైలుకు వెళ్లక తప్పని పరిస్థితి**

న్యూఢిల్లీ,జూన్1(పీపుల్స్ మోటివేషన్):

సుప్రీంకో గత నెలలో మంజూరు చేసిన మధ్యంతర బెయిలును పొడిగించాలంటూ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పెట్టుకున్న దరఖాస్తుపై తీర్పును ఢిల్లీ కోర్టు ఈనెల 5వ తేదీకి రిజర్వ్ చేసింది. దీంతో ఈనెల 2వ తేదీన తిరిగి తీహార్ జైలు అధికారుల ముందు కేజ్రీవాల్ లొంగిపోవడం అనివార్యం కానుంది. ఆరోగ్య కారణాలు, వైద్య పరీక్షల రీత్యా ముందస్తు బెయిలు గడువును పొడిగించాలంటూ కేజ్రీవాల్ చేసిన అభ్యర్థనతో విచారణ సందర్భంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విభేదించింది. తన ఆరోగ్యంపై ఆయన తప్పుడు ప్రకటనలు చేశారని కోర్టు దృష్టికి తెచ్చింది. తనను నిర్బంధంలోకి తీసుకున్నప్పటి నుంచి 6 కిలోల బరువు తగ్గానంటూ కేజ్రీవాల్ చేసిన 'పొలిటికల్ ÷–లకెయిమ్'లో నిజం లేదని పేర్కొంది. పైగా ఒక కిలో బరువు పెరిగారని తెలిపింది. వైద్య పరీక్షలు చేయించుకోవడానికి బదులు దేశవ్యాప్తంగా ఆయన పర్యటిస్తున్నారని కోర్టుకు విన్నవించింది. మధ్యంతర బెయిలును పొడిగించాలని కేజ్రీవాల్ కోరడంలో ఔచిత్యాన్ని కూడా ఈడీ ప్రశ్నించింది. రెగ్యులర్ బెయిల్ కోరే స్వేచ్ఛను సుప్రీం కోర్టు ఇచ్చిందే కానీ, మధ్యంతర బెయిల్‌ను పొడిగించమని కోరడానికి కాదని ఈడీ తరఫున కోర్టుకు హాజరైన అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఎస్.వి.రాజు వాదించారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## ఉమ్మడి పాలమూరు జిల్లాలో నకిలీ పత్తివిత్తనాలు కలకలం

- వరంగల్‌లోనూ భారీ స్థాయిలో నకిలీ పత్తి విత్తనాలు పట్టివేత

**మహబూబ్‌నగర్,జూన్1(పీపుల్స్ మోటివేషన్) :**

ఉమ్మడి పాలమూరు జిల్లాలో నకిలీ పత్తివిత్తనాలు కలకలం రేపుతున్నాయి. ప్రతీఏటా వానకాలం సీజన్ ప్రారంభానికి ముందు పోలీసులు, వ్యవసాయ అధికారులు దాడులు చేస్తున్నా ఈ నకిలీకి కట్టడి పడటం లేదు. అసలు మూలాలు అన్వేషణను గాలికొదిలి కేవలం ఎరువులు, సీడ్ దుకాణాల్లో మాత్రమే తనిఖీలు చేసి చేతులు దులుపుకుంటున్నారు అధికారులు. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో రెండు ప్రాంతాల్లో నకిలీ పత్తివిత్తానాలను పట్టుకోవడంతో రైతాంగం అందోళనలో మునిగిపోయింది. నకిలీ పత్తి విత్తనాలు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో రైతాంగాన్ని కలవరపెడుతున్నాయి. వర్షకాలం సీజన్ ప్రారంభం కావడంతో దుక్కిదున్ని పంటలు వేద్దామనుకున్న అన్నదాతకు నకిలీ విత్తనాల భయం పట్టుకుంది. పోలీసులు టాస్క్ ఫోర్స్, వ్యవసాయశాఖ అధికారులు సంయుక్తంగా నకిలీ నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామంటున్నప్పటికి మార్కెట్లో చలామణీ అవడం రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. నకిలీ విత్తనాలకు సంబంధించి మూలం ఏంటో తెలిసినప్పటికీ ఆ దిశగా చర్యలు ఉండడం లేదని అన్నదాతలు వాపోతున్నారు. ఇటీవలే జిల్లాలోని రెండు ప్రాంతాల్లో నకిలీ విత్తనాలు పట్టుబడడంతో అన్నదాతలు మరింత భయానికి గురవుతున్నారు. ఏప్రిల్ 24న మహబూబ్?నగర్ జిల్లా జడ్చర్ల మండలం గోప్లాపూర్?లో 221కేజీల బీటీ-3 రకం పత్తి విత్తనాలను టాస్క్ ఫోర్స్, వ్యవసాయ అధికారులు సంయుక్తంగా పట్టుకున్నారు. అలాగే 27న కొడంగల్ మండలం హస్నాబాద్?లో 9.72క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఉమ్మడి జిల్లా పరిధిలోని రెండు ప్రాంతాల్లో నకిలీ విత్తనాలు కలకలం సృష్టించడంతో రైతులు విత్తనాలు కొనుగోలు విషయంలో సందిగ్ధంలో పడుతున్నారు. ఈ నకిలీ విత్తన మాఫీయాలో సంబంధించి మార్కెటింగ్?లో ఏపీకి చెందిన వారే కీలకంగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా గుంటూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాలకు చెందిన వారు ప్రధాన పాత్ర పోషిస్తున్నట్లు అధికారుల విచారణలో తేలుతోంది. ఉమ్మడి జిల్లాలో దొరికిన రెండు ప్రాంతాల్లో నకిలీ విత్తనాల లింక్?లు ఏపీకి చెందినట్లు స్పష్టమైంది. జడ్జర్ల గోప్లాపూర్?లో పట్టుబడ్డ నిందితులు గుంటూరు నుంచి విత్తనాలు తెప్పించినట్లు ఒప్పుకున్నారు. ఇక కొడంగల్ హస్నాపూర్?లో నిందితులు సైతం ప్రకాశం జిల్లాకు చెందిన వేణుబాయి ఇక్కడే డంప్ చేశాడని చెప్పారు. అయితే వీరంతా గ్రామాల్లో కొందరికి డబ్బు ఆశ చూపి నేరుగా రైతులకు నకిలీ విత్తనాలు అమ్ముతున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. గుట్టుచప్పుడు కాకుండా గ్రామాల్లోకి నకిలీ విత్తనాలను భారీగా డంప్ చేసి అమాయక రైతులే లక్ష్యంగా వీటిని అంటగడుతున్నట్లు తెలుస్తోంది. ఇక అసలు నకిలీ గుట్టును వదిలేసి కేవలం పై పై తనిఖీలతో పోలీసులు, అధికారులు చేతులు దులుపుకుంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లాభాపేక్ష కోసం కొంత మంది నకిలీ విత్తనాలను విక్రయిస్తూ రైతులను మోసం చేస్తున్నారు. ఎవరికీ అనుమానం రాకుండా నకిలీ విత్తనాలను నిల్వ చేసి విక్రయిస్తున్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నకిలీ పత్తి విత్తనాలను విక్రయిస్తున్న అంతర్ రాష్ట్ర ముఠాలోని సభ్యుడితో పాటు ప్రభుత్వ నిషేధిత గడ్డిమందును విక్రయిస్తున్న మరో నిందితుడితో కలిపి టాస్క్‌ఫోర్స్, సంగెం పోలీసులు సంయుక్తంగా కల్సి ఇద్దరు నిందితులను అరెస్టు చేయగా..మరో ఇద్దరు నిందితులు పరారీలో వున్నారు. వర్షాకాలం సీజన్‌లో అమ్మకానికి ఉన్న సుమారు పది లక్షల విలువైన 310 కిలోల నకిలీ పత్తి విత్తనాలు, రెండు సెల్‌ఫోన్లు, లక్ష పది వేల రూపాయల విలువగల 122 లీటర్ల నిషేధిత గడ్డి మందులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.వరంగల్ జిల్లా సంగెం మండలం గాంధీనగర్‌కు చెందిన నిందితుడు కోడూరి శ్రీనివాస్‌రావు తనకు వరసకు మామ ఆయిన సూర్యాపేట జిల్లాతిరుమలగిరి ప్రాంతానికి చెందిన నాగమల్లేశ్వర్ రావుతో కలిసి ఆంధ్రప్రదేశ్,కర్ణాటక,మహారాష్ట్ర రాష్ట్రాలకు భారీ స్థాయిలో నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తున్నారు. శ్రీనివాస్ రావు,నాగమల్లేశ్వర్ ఇద్దరు కలిసి గుంటూరు జిల్లా పెద్దకూరపాడుకు చెందిన ఏటుకూరి సుబ్బరావు వద్ద పెద్ద మొత్తంలో నకిలీ పత్తి విత్తనాలను తక్కువ ధరకు కోనుగోలు చేశారు. నిందితులు కోనుగోలు చేసిన ఈ విత్తనాలు గ్లైసెట్ గడ్డి మందుకు తట్టుకోనే శక్తి కలిగి ఉందంటూ పత్తి దిగుబడి అధికమని, ఎక్కువమార్లు కలుపు తీయాల్సిన అవసరం లేదని, మాయమాటలు చెబుతూ రైతులను నమ్మించి నకిలీ పత్తి విత్తనాలను ఎక్కువ ధరకు విoయించేందుకు నిందితుడు శ్రీనివాస్‌రావు తన ఇంటి వద్ద నకిలీ పత్తి విత్తనాలను విక్రయించేందుకుగా ఉండగా, పోలీసులకు అందిన పక్కా సమాచారంతో అధికారులు దాడి చేశారు. టాస్క్‌ఫోర్స్,సంగెం పోలీసులు సంయుక్తంగా దాడి చేసి విక్రయాలకు సిద్దంగా వున్న నకిలీ పత్తి విత్తనాలతో పాటు, ప్రభుత్వ నిషేధిత 50 లీటర్ల గడ్డి మందును పోలీసులు స్వాధీనం చేసుకోని నిందితుడు శ్రీనివాస్‌రావును అదుపులోకి తీసుకున్నారు. మరో సంఘటనలో సంగెం మండలం, తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మెంతుల రాజేష్ ప్రభుత్వం పూర్తి నిషేధించిన గడ్డి మందుకు ఇంటి వద్ద అక్రమంగా విక్రయిస్తున్నట్లుగా టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సమాచారం రావడంతో పోలీసులు నిందితుడి ఇంటిలో తనీఖీ చేయగా 72లీటర్ల గడ్డిమందును పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అన్నదాతను నమ్మించి మోసం నకిలీ విత్తనాలను విక్రయిస్తే సహించేది లేదని, ఎవరైన నకిలీ విత్తనాలను, విక్రయించినా, సరఫరా చేసినా వారిపై పీడీ యాక్ట్ అమలు చేయడం జరుగుతుందని అధికారులు హెచ్చరించారు. ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లుగా సమాచారం అందింటే తక్షణమే 8712685070 వాట్సప్ నంబర్‌కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా వుంచబడుతాయని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## అల్యూమినియం పరిశ్రమలో గ్యాస్ లీక్

**తిరుపతి,జూన్1(పీపుల్స్ మోటివేషన్):**

ఏర్పేడు మండలం రాజులపాలెంలోని సీఎంఆర్ అల్యూమినియం పరిశ్రమలో 50 మంది కార్మికులు అస్వస్థతకు గురయ్యారు. అల్యూమినియం తుక్కు కరిగించే క్రమంలో చిన్నపాటి గ్యాస్ సిలిండర్ లీకేజీ కావడంతో దాదాపు 50 మంది కార్మికులు ఉన్నట్టుండి వాంతులు చేసుకొని సొమ్మసిల్లి పడిపోయారు. దీంతో పరిశ్రమ యాజమాన్యం వారిని వెంటనే రేణిగుంట బాలాజీ ఆస్పత్రికి తరలించింది. వైద్య పరీక్షల అనంతరం ఆరోగ్యం మెరుగుపడిన కార్మికులను తిరిగి పరిశ్రమకు తీసుకొచ్చారు. కొందరు కార్మికుల ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో ఆసుపత్రిలోనే చికిత్స పొందుతున్నారు. ప్రమాదశాత్తూ ఒక్కసారిగా గ్యాస్ లీక్ కావడంతో సుమారు 50మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. బాధితుల్లో 25మంది మహిళలు ఉండటం గమనార్హం.

# ప్రశాంతంగా ముగిసిన సార్వత్రిక ఎన్నికలు

- ఏడు రాష్ట్రాల్లో జరిగిన పోలింగ్
- బెంగాల్‌లో పలుచోట్ల హింసాత్మక ఘటనలు
- సీపీఎం, ఐఎస్ఎఫ్ నేతలు, కార్యకర్తల మధ్య ఘర్షణ

**న్యూఢిల్లీ,జూన్1(పీపుల్స్ మోటివేషన్):**

లోక్ సభ ఎన్నికల తుది దశ పోలింగ్ ముగిసింది. మొత్తం ఏడు విడతల్లో జరిగిన ఎన్నికలు.. శనివారం జరిగిన ఏడో దశ పోలింగ్‌తో ముగిశాయి. దీంతో అందరి చూపు జూన్ 4న జరగనున్న కౌంటింగ్‌వైపు పడింది. ఏడో దశలో భాగంగా ఏడు రాష్ట్రాల్లోని 57 అసెంబ్లీ స్థానాలకు, ఒడిషాలోని 42 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరిగింది. చండీగఢ్‌తో పాటు పంజాబ్‌లోని మొత్తం 13 స్థానాలు, హిమాచల్ ప్రదేశ్‌లోని నాలుగు స్థానాలు, ఉత్తరప్రదేశ్‌లోని 13 స్థానాలు, పశ్చిమ బెంగాల్‌లో 9, బీహార్‌లో 8, ఒడిశాలో 6, జార?ండ్‌లో మూడు స్థానాలకు శనివారం పోలింగ్ ముగిసింది. ఒడిశాలోని 42 అసెంబ్లీ నియోజకవర్గాలకు, హిమాచల్ ప్రదేశ్‌లోని ఆరు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు ఒకేసారి జరిగాయి. ఈ సాయంత్రం 5 గంటలకు, ఏడు రాష్ట్రాలు, చండీగఢ్‌లో 58.3% ఓటింగ్ నమోదైంది. బీహార్‌లో అత్యల్పంగా 35% కంటే ఎక్కువ ఓటింగ్ నమోదు కాగా, హిమాచల్ ప్రదేశ్‌లో అత్యధికంగా 48.6% నమోదైంది. లోక్ సభ తుది దశ ఎన్నికల వేళ పశ్చిమ బెంగాల్ లోని పలుచోట్ల హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. బెంగాల్ రాజధాని కోల్‌కతాకు దగ్గర్లోని జాదవ్ పూర్ లోక్ సభ నియోజకవర్గంలో సీపీఎం, ఐఎస్ఎఫ్ నేతలు, కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగింది. సౌత్ 24 పరగణాల జిల్లాలో ఓ పోలింగ్ బూత్ లోకి చొరబడిన జనం.. ఈవీఎంతో పాటు ఎన్నికల సామగ్రిని ఎత్తుకెళ్లి దగ్గర్ లోని నీటి కుంటలో పడేశారు. భాన్ గర్ నియోజకవర్గంలో అధికార తృణమూల్ కాంగ్రెస్ కార్యకర్తలు, ఏఐఎస్ఎఫ్ కార్యకర్తల మధ్య గొడవ జరిగింది. తృణముల్ కాంగ్రెస్ కార్యకర్తలు ఏఐఎస్ఎఫ్ అభ్యర్థికి చెందిన వాహనాన్ని ధ్వంసం చేశారు. అటు ఇదే జిల్లాలోని జయ్ నగర్ నియోజకవర్గ పరిధిలోని కుల్తాలీలో పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో అల్లర్లు చెలరేగాయి. పోలింగ్ బూత్‌లోకి తమ ఏజెంట్లను అనుమతించట్లేదని ఓ పార్టీకి చెందిన కార్యకర్తలు పొలింగ్ స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు. అంతటితో ఆగకుండా మూకుమ్మడిగా పోలింగ్ బూత్‌లోకి చొరబడ్డారు. అటు ఎన్నికల సామగ్రిని చెల్లాచెదురు చేసి ధ్వంసం చేశారు. ఓ ఈవీఎంతో పాటు వీవీప్యాట్ మెషిన్లను ఎత్తుకెళ్లారు. వాటిని దగ్గర్లోని ఓ నీటి కుంటలో పడేశారు. పోలింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో.. బందోబస్తు విధుల్లో ఉన్న పోలీసులు ఆందోళనకారులను చెదరగొట్టారు. నీటిలో పడేసిన ఎన్నికల సామగ్రిని, ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌ను వెలికితీశారు. అయితే, ఈ ఘటనపై ఎన్నికల సంఘం వివరణ ఇచ్చింది. కుల్తాలీలో ముందు జాగ్రత్త చర్యగా అదనంగా ఏర్పాటు చేసిన ఈవీఎం, వీవీప్యాట్లనే నీటి కుంటలో పడేశారని పేర్కొంది. కుల్తాలీ పోలింగ్ బూత్ లో పోలింగ్ యథావిధిగా జరుగుతోందని స్పష్టం చేసింది. సెక్టార్ ఆఫీసర్ కు మరో ఈవీఎంను అందజేసినట్లు తెలిపింది. ఇక ఈ ఘటనపై కుల్తాలీ సెక్టార్ ఆఫీసర్ పోలీసులకు ఫిర్యాదు చేశారని ఈసీ స్పష్టం చేసింది. దీనిపై పోలీసులు సమగ్ర విచారణ చేపట్టారని పేర్కొంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ బూత్ వద్ద అదనపు బలగాలను ఏర్పాటు చేసినట్లు ఎన్నికల కమిషన్ పేర్కొంది.



## ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై అటకెక్కించే కుట్రలు

- సమగ్ర విచారణ జరగకుండా చేస్తున్నారు
- సరిగ్గా విచారణ జరిగితే కేసీఆర్, కేటీఆర్ జైలుకే
- విచారణ జరగకుండా ఢిల్లీ స్థాయిలో ఒత్తిళ్లు
- బండి సంజయ్ లేఖ తీవ్ర ఆరోపణలు

**హైదరాబాద్,జూన్1(పీపుల్స్ మోటివేషన్):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బండి సంజయ్ లేఖ రాశారు. కాళేశ్వరం మాదిరిగానే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సమగ్ర విచారణ జరగకుండా అటకెక్కించే కుట్రలు జరుగుతున్నాయని అనుమానం వ్యక్తం చేశారు. ఈ రెండు అంశాలపై విచారణ జరిగితే కేసీఆర్, కేటీఆర్ జైలుకు వెళ్లక తప్పదన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఫోన్ ట్యాపింగ్ పై విచారణ జరగకుండా ఢిల్లీ స్థాయిలో ఒత్తిళు వస్తున్నాయని తెలిపారు. భారీ ఎత్తున డబ్బులు చేతులు మారినట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కారకులు కేసీఆర్, కేటీఆర్ లకు నోటీసులిచ్చి విచారిస్తే రాష్ట్ర దర్యాప్తు సంస్థల విశ్వసనీయత పెరిగేదన్నారు. ఆ పని చేయకపోవడంవల్లే సీబీఐ విచారణ కోరుతున్నామన్నారు. ఫోన్ ట్యాపింగ్ అత్యంత తీవ్రమైన నేరమన్నారు. ప్రజాప్రతినిధులకు రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ప్రసాదించిన హక్కులను కూడా ఫోన్ ట్యాపింగ్ తో కాలరాశారన్నారు. భార్యాభర్తలు మాట్లాడుకునే అంశాలను కూడా ట్యాపింగ్ చేసి వ్యక్తిగత జీవితాల్లోకి చొరబడ్డారన్నారు. ఫోన్ ట్యాపింగ్ తో వ్యాపారులు, బిల్డర్లు, పారిశ్రామికవేత్తలుసహా పలువురు సెలబ్రిటీలను బెదిరించి డబ్బులు వసూలు చేయడంతోపాటు తమ అవసరాలను తీర్చుకున్నారన్నారు. ఫోన్ ట్యాపింగ్ కోసం విదేశాల నుండి ప్రత్యేకంగా పరికరాలు తెప్పించారన్నారు. బీఆర్ఎస్ ఓడిపోయాక ఫోన్ ట్యాపింగ్ పరికరాల ధ్వంసం పేరుతో దేశ భద్రతకు, ఉగ్రవాదులకు సంబంధించిన కీలకమైన సమాచార డేటాను కూడా ధ్వంసం చేశారన్నారు. వ్యాపార సంస్థలు ప్రతిపక్షాలకు విరాళాలు ఇవ్వకుండా ఫోన్ ట్యాపింగ్ ను వాడుకున్నారన్నారు. ఫోన్ ట్యాపింగ్ ప్రధాన సూత్రధారి ప్రభాకర్ రావు అమెరికాలో తలదాచుకున్నా ఎందుకు స్వదేశానికి రప్పించలేకపోయారన్నారు. ఫోన్ ట్యాపింగ్ పై వాస్తవాలు నిగ్గు తేలాలంటే సీబీఐ, ఈడీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలు జోక్యం అనివార్యం అన్నారు. మీరే సీబీఐ విచారణ జరపాలని కేంద్రానికి లేఖ రాయండన్నారు. రాష్ట్రంలోకి సీబీఐ రాకుండా గత ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని కోరారు. ప్రతిపక్షాలపై సైబర్ దాడికి కారకుడైన మాజీ సీఎం కేసీఆర్, ఆయన కుమారుడు కేటీఆర్ లకు నోటీసులిచ్చి విచారణ జరిపి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసి రాజ్యాంగ హక్కులనే ఉల్లంఘించిన కేసీఆర్ ను, కేటీఆర్ లు ఎమ్మెల్యే పదవులకు అనర్హులు అని తెలిపారు. తెలంగాణ శాసనసభా నాయకుడిగా ఉన్న మీరు కేసీఆర్, కేటీఆర్ లను అనర్హులుగా ప్రకటించే విషయంపై స్పీకర్ కు లేఖ రాయాలన్నారు.

## అమరుల త్యాగాలు స్మరించుకోవాలి

- ప్రజలకు మంత్రి జూపల్లి శుభాకాంక్షలు

**హైదరాబాద్,జూన్1(పీపుల్స్ మోటివేషన్):**

ప్రత్యేక రాష్ట్రం కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరుల త్యాగాల్ని స్మరించుకునే ఆవిర్భావ దినోత్సవానికి ఎంతో ప్రాముఖ్యం ఉందని మంత్రి జూపల్లి కృష్ణారావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారికి ఈ సందర్భంగా నివాళి అర్పిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందరికీ సమానంగా అందినప్పుడే అమరులకు నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు, సకల జనులకు, ప్రత్యేక రాష్ట్ర అకాంక్షను గౌరవించి మద్దతు తెలిపిన ప్రతీ ఒక్కరికీ, తెలంగాణ కలను సాకారం చేసిన సోనియా గాంధీ కి ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారని వ్యాఖ్యానించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తోందని అన్నారు. 'నా తెలంగాణ కోటి రతనాల వీణ అన్న మహనీయుల ఆశయ సాధనకు' ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. అన్నివర్గాల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల మన్ననలను పొందుతున్నదని వివరించారు. యావత్ తెలంగాణ సమాజం మనోభావాలకు అనుగుణంగా, ప్రజా సంఘాలు, పౌర సంస్థలు, ఉద్యోగ సంఘాలతో సంప్రదిస్తూ... వారి అభిప్రాయాలను గౌరవిస్తూ... ప్రజాస్వామిక పాలనను అందిస్తూ... కాంగ్రెస్ ప్రభుత్వం నూతన ఒరవడిని సృష్టించిందని మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యాఖ్యానించారు.

## రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు దూరంగా సోనియా గాంధీ?

**న్యూఢిల్లీ,జూన్1(పీపుల్స్ మోటివేషన్):**

రాష్ట్ర అవతరణ వేడుకలకు సోనియా గాంధీ వచ్చే అవకాశం లేనట్లు తెలుస్తోంది. ఆరోగ్య సమస్యల కారణంగా సోనియా గాంధీ రాలేకపోవచ్చని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. మే 28న ఢిల్లీ పర్యటనకు వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి సోనియా గాంధీని వేడుకలకు రావాలని ఆహ్వానించారు. ఏఐసీసీ సోనియా గాంధీ ఆవిర్భావ వేడుకలకు హాజరవుతారని తెలిపింది. అంతలోనే వేడుకలకు సోనియా రావడం లేదంటూ కాంగ్రెస్ వర్గాల నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం అందినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇదిలా ఉంటే రాష్ట్ర వేడుకలకు విద్యావేత్తలు, ఉద్యమకారులతో పాటు వివిధ వర్గాల వారికి ఆహ్వానం అందించారు. జూన్ 2న జరిగే ఆవిర్భావ వేడుకలకు ప్రభుత్వం ఏర్పాట్లను పూర్తి చేసింది. ఈ నేపథ్యంలోనే చార్మినార్, ట్యాంక్ బండ్, సచివాలయం, అమర జ్యోతి స్థూపం, గోల్కొండ తో పాటు వివిధ పర్యాటక ప్రాంతాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఆయా ప్రాంతాల్లో కట్టుదిట్టమై భద్రతా ఏర్పాట్లను చేయగా.. సీఎస్ శాంత కుమారి దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ వేడుకలకు ఏర్పాట్లు చేస్తున్నారు.తెలంగాణ ఆవిర్భావ వేడుకల సందర్భంగా నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ప్రభుత్వంతో పాటు బీఆర్ఎస్ కూడా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలోనే ట్యాంక్ బండ్,సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ ప్రాంతాల్లో పలు కార్యక్రమాలను నిర్వహించనున్నారు. దీంతో శనివారం అర్ధరాత్రి నుంచి ఆదివారం అర్ధరాత్రి వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని.. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని అధికారులు సూచించారు.

## చంద్రబాబు విదేశీ పర్యటనపై గోప్యత ఎందుకు?

**అమరావతి,జూన్1(పీపుల్స్ మోటివేషన్):**

చంద్రబాబు విదేశీ పర్యటన మిలియన్ డాలర్ల ప్రశ్న అని మంత్రి జోగి రమేష్ అన్నారు. ఏ దేశానికి వెళ్ళాడో.. ఎక్కడికి వెళ్ళాడో పార్టీ నేతలకు సైతం తెలియదని, విదేశీ పర్యటన ఇంత గోప్యంగా ఉంచాల్సిన అవసరం ఏంటని మంత్రి జోగి రమేష్ అన్నారు. ఎన్నికల్లో దోచుకున్న డబ్బులు దాచుకోడానికి వెళ్లాడు కనుకే ఇంత రహస్యమన్నారు. విదేశాల్లో పెట్టుబడులు పెట్టడానికి వెళ్లారో ప్రజలకు చెప్పాలి. ఏ దేశం వెళ్లినా ఒక ఫోటో దిగి పంపించే చంద్రబాబు.. ఈసారి ఎందుకు ఫోటోలు కూడా పంపలేదు?. అసలు ఈ పది రోజులు ఎక్కడకు వెళ్లారో ఎందుకు చెప్పటం లేదని అనుమానాలు వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నాయకుడు కాబట్టి ఆయన పర్యటన గురించి ప్రజలకు అవసరం. ఏబీ వెంకటేశ్వరావు టీడీపీ తొత్తు కాదా..? అని ఆయన ప్రశ్నించారు. పరికరాల కొనుకోలు స్కాంలో కేంద్ర నిఘా వ్యవస్థ కూడా పాత్ర ఉందని నిర్ధారించిందని, ఏబీ వెంకటేశ్వరావు ఒంటిపై బట్టలు మాత్రమే ఖాకీ.. లోపల అంతా యెల్లో నే అని ఆయన అన్నారు. వైసిపి మళ్ళీ భారీ మెజారిటీ తో గెలవడం ఖాయమని, వైసీపీ శ్రేణులంతా సంబరాలకు సిద్దం అవ్వండని మంత్రి జోగి రమేష్ అన్నారు.

## భయం లేదు..మళ్లీ బిజెపిదే అధికారం

**న్యూఢిల్లీ,జూన్1(పీపుల్స్ మోటివేషన్):**

ఈ నెల 4 వ తేదీన వెలువడే లోక్ సభ ఎన్నికల ఫలితాలపై ఆందోళన అవసరం లేదని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తెలిపారు. దేశ ప్రజలందరూ ప్రధాని నరేంద్ర మోడీ వైపే ఉన్నారని చెప్పారు. ఇక, దేశంలో బీజేపీ మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుందని జోస్యం చెప్పుకొచ్చారు. ఎన్డీయే 400 సీట్లకు పైగా గెలుస్తుందనే ఆయన ధీమా వ్యక్తం చేశారు. దేశానికి మోడీ అవసరముందని ప్రజలు గ్రహించారు.. అందుకే, మాకు ఈ సారి భారీ మేజార్టీ రాబోతుందన్నారు. చింద్వారా సీటుతో సహా మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లలో అన్ని స్థానాలను గెలుస్తాం.. రాజస్థాన్ లోనూ మెరుగైన ఫలితాలు వస్తాయని జేపీ నడ్డా వెల్లడించారు. కాగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ధ్యానంపై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలపై కూడా జేపీ నడ్డా స్పందించారు.. వారికి ఆధ్యాత్మిక విషయాలు పూర్తిగా తెలియవు.. వారు కేవలం పొలిటికల్ టూరిస్టులు మాత్రమేనంటూ మండిపడ్డారు. కేవలం ఎన్నికల టైంలోనే మతపరమైన పర్యటనలు చేస్తారంటూ నడ్డా ఎద్దేవా చేశారు. ప్రతిపక్షాలు ఎన్నికలను వర్గీకరించి ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దక్షిణాదిలోనే బీజేపీ అన్ని రికార్డులను బద్దలు కొడుతుందని విశ్వాసం మాకు ఉందన్నారు. తెలంగాణ. తమిళనాడులో ఓట్ల శాతం గణనీయంగా పెరిగింది.. ఇక్కడి ప్రజలు మోడీ నాయకత్వంలో కొత్త మార్పులను చూసేందుకు సిద్ధంగా ఉన్నారని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా చెప్పుకొచ్చారు.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆదివారం | జూన్ | 2 | 2024



# సిరియాలో టర్కియే డ్రోన్ దాడి

**నలుగురు అమెరికా యోధులు మృతి**

**సిరియా,జూన్1(పీపుల్స్ మోటివేషన్):**

టర్కీ సిరియాలోని ఉత్తర ప్రాంతంపై డ్రోన్‌తో దాడి చేసింది. ఈ దాడిలో అమెరికాకు మద్దతు ఇస్తున్న నలుగురు యోధులు మరణించారు. 11 మంది పౌరులు గాయపడ్డారు. టర్కీ అధ్యక్షుడి ప్రకటన తర్వాత ఈ దాడి జరిగింది. దీనిలో అతను కుర్దిష్ నేతృత్వంలోని సమూహంపై చర్య గురించి మాట్లాడాడు. తుర్కియే కుర్దిష్ నేతృత్వంలోని సమూహాన్ని తీవ్రవాద సంస్థగా భావిస్తాడు. ఈ దాడి ఉత్తర నగరం కమిష్లీ.. దాని పరిసర ప్రాంతాలలో జరిగింది. ఈ ప్రాంతం అమెరికా మద్దతు గల.. కుర్దిష్ నేతృత్వంలోని సిరియన్ డెమోక్రటిక్ ఫోర్సెస్ (%వాణఖీ%) ఆక్రమించింది. వారి స్థానాలతో పాటు పౌరుల ఇళ్లు, వాహనాలపై దాదాపు 8 సార్లు దాడులు చేశారని ఎస్డీఎఫ్ తెలిపింది. ఈశాన్య సిరియాలో ఇటువంటి టర్కీ దాడులు అసాధారణం కాదు. ఖమిష్లీకి పశ్చిమాన ఉన్న అమూడా నగరంలో పారామెడిక్స్‌పై దాడి జరిగిన తర్వాత, ఆ ప్రాంతాలకు చేరుకోవడానికి ప్రయత్నించామని, అయితే టర్కీ దాడిలో తమ అంబులెన్స్‌లలో ఒకటి పూర్తిగా దెబ్బతిన్నదని కుర్దిష్ రెడ్ క్రెసెంట్ తెలిపింది. ఈ దాడి గురించి కుర్దిష్ నేతృత్వంలోని దళం పూర్తి సమాచారాన్ని అందించింది. టర్కీ అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్ గురువారం ఇచ్చిన ప్రకటన తర్వాత సిరియాపై టర్కీ చేసిన ఈ డ్రోన్ దాడి జరిగింది. సిరియాలోని ఉత్తర, తూర్పు భాగాలను నియంత్రించే కుర్దిష్ నేతృత్వంలోని అటానమస్ అడ్మినిస్ట్రేషన్, జూన్ 11న మునిసిపల్ ఎన్నికలను నిర్వహించాలని యోచిస్తున్నట్లు ప్రకటించింది. ఓట్లు హసాకే, రక్కా, డీర్ ఎల్-జోర్, అలెప్పో ప్రావిన్స్ తూర్పు భాగంలో నిర్వహించబడతాయి. ఈ రాబోయే ఎన్నికలు సిరియా, టర్కియే రెండింటి ప్రాదేశిక సమగ్రతకు ముప్పుగా అభివర్ణిస్తారు.టర్కీ అధ్యక్షుడు ఎర్డోగాన్ మాట్లాడుతూ.. ఉత్తర సిరియాలోని కుర్దిష్ నేతృత్వంలోని గ్రూపులు స్థానిక ఎన్నికలను నిర్వహించడానికి ప్రణాళికలతో ముందుకు వెళితే వారిపై చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమన్నారు. ఎన్నికల సాకుతో మన దేశంపై చర్య తీసుకోవడానికి సిద్ధంగా లేం. సిరియా ప్రాదేశిక సమగ్రతకు వ్యతిరేకంగా ఉగ్రవాద సంస్థ చేపడుతున్న దూకుడు చర్యలను నిశితంగా పరిశీలిస్తున్నాయి. అయితే, ఈ విషయంపై టర్కీ ఇంకా ఎలాంటి వ్యాఖ్యానం చేయలేదు. ఈశాన్య సిరియాలో ఇటువంటి ఎన్నికలకు ప్రస్తుతం పరిస్థితులు ఉన్నాయని తాము నమ్మడం లేదని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి వేదాంత్ పటేల్ ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. ఈ గ్రూపులకు టర్కియేలో నిషేధించబడిన కుర్దిష్ ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నాయని ఆరోపించారు. కుర్దిష్ మిలీషియా గ్రూప్, పీపుల్స్ ప్రొటెక్షన్ యూనిట్స్ అని కూడా పిలుస్తారు, ఇది టర్కీలో చట్టవిరుద్ధమైన కుర్దిష్ గ్రూపుతో ముడిపడి ఉంది. ఇది కుర్దిస్తాన్ వర్కర్స్ పార్టీతో సహా 1984 నుండి టర్కీలో తిరుగుబాటుకు నాయకత్వం వహిస్తుంది. పీపుల్స్ ప్రొటెక్షన్ యూనిట్లు సిరియన్ డెమోక్రటిక్ ఫోర్సెస్‌కు వెన్నెముకగా పనిచేస్తాయి. ఇస్లామిక్ స్టేట్ గ్రూపుకు వ్యతిరేకంగా పోరాటంలో కీలకమైన అమెరికా మిత్రపక్షం. టర్కీ ఆగ్రహించిన ఎస్డీఎఫ్ కి అమెరికా మద్దతు ఇస్తుంది.

## పాలేరుకు సీసీ రోడ్డు ఇచ్చే బాధ్యత నాదే

- **మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ**

**హైదరాబాద్,జూన్1(పీపుల్స్ మోటివేషన్):**

పాలేరు నియోజకవర్గంలో ప్రతి ఇంటి ముందు ఎన్ని కోట్లు ఖర్చైనా సీసీ రోడ్డు ఇచ్చే బాధ్యత నాదే అని రెవెన్యూ, ఐ అండ్ పీఆర్, గృహ నిర్మాణం శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పాలేరు నియోజకవర్గంలో రెండు నెలల్లో హై టెన్షన్ వైర్లని తొలగిస్తానని తెలిపారు. కొత్త రేషన్ కార్డు కొత్త పెన్షన్ లేదు రాబోయే కొద్ది రోజుల్లో మీ పేదోడి ప్రభుత్వం కార్డుతో పాటు పెన్షన్ కూడా ఇవ్వడం జరుగుద్దని మీకు తెలియజేస్తున్నా అన్నారు. ఆరోగ్య విషయంలో చదువుల విషయంలో ఎంత ఇబ్బంది వచ్చినా ఈ ప్రభుత్వం పెద్దపేట రెండిటికీ ఏసింది అని కూడా మీకు చెప్తున్నా అన్నారు. పేదోళ్లకు ఇళ్ల స్థలం యిచే బాధ్యత నాది అని తెలుపుతన్న అన్నారు. అతి కొద్ది రోజుల్లో పాలేరు నియోజకవర్గా పేద ప్రజల కోసం కార్పొరేట్ హాస్పిటల్ కట్టిస్తా అన్నారు. ఎలక్షన్ కోడ్ అయిపోగానే కబ్జా కి గురైన ప్రతి ప్లాటిని వెలికి తీస్తా అన్నారు. నా వాళ్లు మీ వాళ్ళు అనే తేడా లేకుండా నాకోసం పనిచేసిన నాయకులైన ఎవరిని ఉపేక్షించేది లేదు ప్రతి స్థలాన్ని వెలికి తీసే బాధ్యత నాదన్నారు. పాలేరు నియోజకవర్గం లో ప్రతి ఇంటి ముందు ఎన్ని కోట్లు ఖర్చైనా సీసీ రోడ్డు ఇచ్చే బాధ్యత నాదే అన్నారు. గ్రామాల్లో రోడ్లు వెడల్పు చేయాలంటున్నారు రోడ్డుకి ఇరు ప్రక్కల ఉన్న ప్రజలు సహకరిస్తే ఎంత ఖర్చైనా రోడ్లు వెడల్పు చేస్తానని తెలిపారు.

## మోడీకి చట్టం వర్తించదా..?

- **ధ్యానం ఫోటోపై దిగ్విజయ్ సింగ్ ఆగ్రహం**

**న్యూఢిల్లీ,జూన్1(పీపుల్స్ మోటివేషన్):**

ప్రధాని నరేంద్రమోడీ ధ్యానంపై కాంగ్రెస్, ఆ పార్టీ నేతలు విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు. ఏడో దశ ఎన్నికల ప్రచారం ముగిసిన కొద్ది గంటల తర్వాత మే 30న ప్రధాని మోడీ కన్యాకుమారికి వెళ్లారు. అక్కడే 45 గంటలపాటు ధ్యానం చేశారు. ఒకప్పుడు స్వామి వివేకానంద ధాన్యం చేసిన "వివేకానంద మెమోరియల్" స్థలంలో ఆయన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అయితే, ఎన్నికల ముందు ఇలా చేయడంపై కాంగ్రెస్ అభ్యంతరం తెలిపింది. దీనిపై కేంద్ర ఎన్నికల సంఘానికి కూడా ఫిర్యాదు చేసింది. ఈ రోజు ప్రధాని మోడీ తన ధ్యానాన్ని ముగించారు. ఢిల్లీకి పయణమయ్యారు. ఇదిలా ఉంటే, తాజాగా కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ మోడీ ధ్యానంపై ఫైర్ అయ్యారు. వివేకానంద మెమోరియల్‌లో ఫోటోగ్రఫీకి అనుమతి లేదని ఆయన అన్నారు. కానీ మోడీ ధ్యానం చేస్తున్న ఫోటోలు బయటకు రావడంపై అభ్యంతరం తెలిపారు. మోడీకి చట్టం, నిబంధనలు వర్తించవా..? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశంపై స్పందించాల్సిందిగా ప్రధాని కార్యాలయాన్ని(పీఎంఓ)ని కోరారు. కపిల్ అనే యూజర్ ప్రధాని ధ్యానాన్ని ఉద్దేశించి ట్వీట్ చేశారు. "ఇక్కడ ఫోటోగ్రఫీకి అనుమతి లేదు మరియు చట్టం ద్వారా శిక్షార్హమైనది కాబట్టి మీరు వివేకానంద మెమోరియల్ లోపల ధ్యాన మందిరం ఫోటోలను చూడటం ఇదే మొదటిసారి." "కెమెరా-జీవి" అంటూ ఎద్దేవా చేశారు. "వివేకానంద రాక్ మెమోరియల్‌ని సందర్శించడానికి ఫోటోగ్రఫీ నియమాలు కఠినమైనవి మరియు పరిమితం చేయబడ్డాయి, ఎందుకంటే ఇది రక్షిత మరియు సున్నితమైన ప్రాంతం. మీరు ఫోటోలు లేదా వీడియోలు తీయడానికి అనుమతి లేదు. స్మారక చిహ్నం లోపల, మీరు స్మారక చిహ్నం వెలుపల నుండి లేదా ఫెర్రీ నుండి మాత్రమే ఫోటోలు లేదా వీడియోలను తీయవచ్చు, మీరు ఇతర సందర్శకుల గోప్యత మరియు గౌరవాన్ని కూడా గౌరవించాలి మీ కెమెరాతో వారిని ఇబ్బంది పెట్టవద్దు లేదా వేధించవద్దు." అంటూ ట్వీట్ చేశారు. ఈ విషయాన్నే దిగ్విజయ్ సింగ్ హైలెట్ చేశారు.

## యాదాద్రి థర్మల్ ప్లాంట్ నిర్మాణంలో అవకతవకలపై విచారణ

**హైదరాబాద్,జూన్1(పీపుల్స్ మోటివేషన్):**

నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెంలో యాదాద్రి థర్మల్ ప్లాంట్ నిర్మాణంలో జరిగిన అవకతవకలపై జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ విచారణ చేపట్టింది. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణంలో అవకతవకలపై జస్టిస్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. విచారణలో భాగంగా యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణ పనులను పరిశీలించి.. అధికారులతో జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి సమావేశమయ్యారు. థర్మల్ పవర్ ప్లాంట్‌లోకి మీడియాను అధికారులు అనుమతించలేదు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి టెండర్లు ఎందుకు పిలవలేదో విచారణ జరిపామని యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ విచారణ కమిటీ చీఫ్ జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి వెల్లడించారు. గత ప్రభుత్వం టెండర్లు ప్రకటించకుండా బీహెచ్ఈఎల్‌కు కేటాయించడంపై విచారణ చేశామన్నారు. పవర్ పర్చేజ్ అగ్రిమెంట్లపై కూడా విచారణ జరుగుతుందన్నారు. భద్రాద్రి, యాదాద్రి, పీపీఏల వ్యవహారాల్లో తీసుకున్న నిర్ణయాల వెనక భాగస్వాములైన వారందరికీ నోటీసులు ఇచ్చామన్నారు. ప్రజల అభిప్రాయాలను తీసుకునేందుకు నోటీసులు ఇచ్చామన్నారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో పోలింగ్ తర్వాత నోటీసులు ఇచ్చామన్నారు. అయినప్పటికీ నోటీసులకు మంచి స్పందన వచ్చిందన్నారు. చాలామంది వారి అభిప్రాయాలను మాకు చెప్పారని.. ప్రభుత్వ నిర్దేశించిన సమయంలోపే రిపోర్టు అందజేస్తామన్నారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో ఆగస్టులో మొదటి యూనిట్, సెప్టెంబర్‌లో రెండవ యూనిట్.. ఆరు నెలల తర్వాత మిగిలిన యూనిట్ల నుంచి విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని అధికారులు చెప్పారని ఆయన వెల్లడించారు.

## బరాక్ ఒబామా అత్త మృతి

**న్యూయార్క్,జూన్1(పీపుల్స్ మోటివేషన్):**

అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ఇంట తీవ్ర విషాదం నెలకొంది. మాజీ ఫస్ట్‌లేడీ, ఒబామా సతీమణి మిచెల్ ఒబామా తల్లి మరియన్ రాబిన్సన్ శుక్రవారం కన్నుమూశారు. ప్రస్తుతం ఆమె వయసు 86. ఈ విషయాన్ని బరాక్, మరియన్ కుటుంబ సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. బరాక్ ఒబామా అమెరికా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో కుమార్తె, అల్లుడితో కలిసి మరియన్ శ్వేత సౌధంలోనే ఉన్నారు. ఒబామా ఇద్దరు పిల్లలు మాలియా, సాషా సంరక్షణను ఆమే చూసుకున్నారు. మరియన్‌ను కుటుంబ సభ్యులు ముద్దుగా 'మొదటి బామ్మ' అని పిలుచుకుంటారు. మరియన్ మృతితో ఇరు కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న పలువురు మరియన్ మృతికి సంతాపం తెలుపుతున్నారు.

## సోనియా లేకపోతే తెలంగాణ వచ్చేది కాదు

- **కేసీఆర్ కూడా ఆమాట చెప్పారు**
- **మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి**

**హైదరాబాద్,జూన్1(పీపుల్స్ మోటివేషన్):**

సోనియా లేకపోతే తెలంగాణ వచ్చేది కాదు, ఆ విషయాన్ని కేసీఆర్ నిండు సభలో చెప్పారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు. కేసీఆర్ ప్రభుత్వంలో అన్ని స్కీంలలో స్కామ్‌లు జరిగాయని.. గొర్రెల పథకంలో భారీ స్కాం జరిగిందన్నారు. నిజామాబాద్ పార్లమెంట్‌తో సహా 12 పార్లమెంట్ స్థానాల్లో గెలుస్తామన్నారు. కాంగ్రెస్ వేవ్‌తో మా నేతలు గెలుస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాబోయే పదేళ్లు మా ప్రభుత్వమేనన్నారు. ఎన్నికల ఫలితాల తర్వాత బీఆర్ఎస్ కనుమరుగు అవుతుందన్నారు. ఆగస్టు 15 లోపు 2లక్షల రుణ మాఫీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రీయ గీతంపై కేటీఆర్ మతి భ్రమించి ఆందోళనలు చేస్తున్నారని విమర్శించారు. చిహ్నంపై అందరితో చర్చించి నిర్ణయం ఉంటుందన్నారు. ఫోన్ ట్యాపింగ్‌లో అందరు రావులే ఉన్నారని ఆరోపించారు. అప్పటి సీఎం కేసీఆర్‌కు మానవత్వం లేదన్నారు. ఆవిర్భావం వేడుకలకు కేసీఆర్‌ను ఆహ్వానించామని.. వస్తారా రారా అన్నది ఆయన విజ్ఞతకు వదిలేస్తామన్నారు. జూన్‌లో అన్ని జిల్లాల్లో మంత్రులు పర్యటిస్తారని.. అభివృద్ధిపై సమీక్షలు ఉంటాయన్నారు. బీఆర్ఎస్ ఒక్క ఎంపీ సీటు గెలవదని.. ఫలితాల తర్వాత ఆ పార్టీ ఉండదన్నారు. బీజేపీ జూటా పార్టీ అంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విమర్శించారు. మోడీ ప్రధానిగా చేసిన అభివృద్ధి చెప్పకుండా.. మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రచారం చేశారని ఆరోపణలు చేశారు. ఫోన్ ట్యాపింగ్‌లో పోలీసులు తమ పని తాము చేసుకుంటున్నారని.. ఎంత మంది లోపలికి వెళ్తారు అన్నది త్వరలో తెలుస్తుందన్నారు.

## ఆందోళన వద్దు.. దేశ ప్రజలంతా మోడీ వైపే..!

- **బీజేపీ మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుంది**
- **బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా**

**న్యూఢిల్లీ,జూన్1(పీపుల్స్ మోటివేషన్):**

ఈ నెల 4 వ తేదీన వెలువడే లోక్ సభ ఎన్నికల ఫలితాలపై ఆందోళన అవసరం లేదని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తెలిపారు. దేశ ప్రజలందరూ ప్రధాని నరేంద్ర మోడీ వైపే ఉన్నారని చెప్పారు. ఇక, దేశంలో బీజేపీ మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుందని జోస్యం చెప్పుకొచ్చారు. ఎన్డీయే 400 సీట్లకు పైగా గెలుస్తుందనే ఆయన ధీమా వ్యక్తం చేశారు. దేశానికి మోడీ అవసరముందని ప్రజలు గ్రహించారు.. అందుకే, మాకు ఈ సారి భారీ మేజార్టీ రాబోతుందన్నారు. చింద్వారా సీటుతో సహా మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లలో అన్ని స్థానాలను గెలుస్తాం.. రాజస్థాన్ లోనూ మెరుగైన ఫలితాలు వస్తాయని జేపీ నడ్డా వెల్లడించారు.కాగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ధ్యానంపై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలపై కూడా జేపీ నడ్డా రియాక్ట్ అయ్యారు.. వారికి ఆధ్యాత్మిక విషయాలు పూర్తిగా తెలియవు.. వారు కేవలం పొలిటికల్ టూరిస్టులు మాత్రమేనంటూ మండిపడ్డారు. కేవలం ఎన్నికల టైంలోనే మతపరమైన పర్యటనలు చేస్తారంటూ నడ్డా ఎద్దేవా చేశారు. ప్రతిపక్షాలు ఎన్నికలను వర్గీకరించి ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దక్షిణాదిలోనే బీజేపీ అన్ని రికార్డులను బద్దలు కొడుతుందని విశ్వాసం మాకు ఉందన్నారు. తెలంగాణ. తమిళనాడులో ఓట్ల శాతం గణనీయంగా పెరిగింది.. ఇక్కడి ప్రజలు మోడీ నాయకత్వంలో కొత్త మార్పులను చూసేందుకు సిద్ధంగా ఉన్నారని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా చెప్పుకొచ్చారు.

## టీజీఎస్పీగా మారిన పోలీస్ శాఖలోగో

**హైదరాబాద్,జూన్1(పీపుల్స్ మోటివేషన్):**

రాష్ట్ర ప్రభుత్వం టీఎస్ స్థానంలో టీజీని అధికారికంగా మార్చిన క్రమంలో..ప్రభుత్వ నిర్ణయానికి తగ్గట్లుగా పోలీస్ శాఖలోనూ అధికారులు లోగోలను మారుస్తున్నారు. అందులో భాగంగానే ఇప్పటి వరకు టీఎస్ఎస్పీగా ఉన్న లోగోను టీజీఎస్పీగా మార్చారు. టీజీఎస్పీ లోగో మార్పును ఆ విభాగం అధికారిక సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేశారు. టీఎస్ఎస్‌పీ బెటాలియన్ల లోగోలు సైతం టీజీఎస్పీ బెటాలియన్లుగా లోగోల్లో మార్పులు చేశారు. ప్రభుత్వ నిర్ణయానికి తగ్గట్లుగా త్వరలోనే పోలీస్ శాఖలోని మిగతా విభాగాల లోగోల్లోనూ మార్పులు చోటు చేసుకోనున్నాయి.

## చెన్నై-ముంబై విమానానికి బాంబు బెదిరింపు

- **ముంబై విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్**

**ముంబై,జూన్1(పీపుల్స్ మోటివేషన్):**

ఇటీవల కాలంలో విమానాల్లో, విమనాశ్రయాల్లో ఆకతాయిలు బాంబులు పెట్టామని బెదిరింపు కాల్స్ వస్తున్న సంగతి తెలిసిందే.. ఈ క్రమంలో.. అధికారులు త్వరితగతిన చర్యలు చేపట్టి సమస్యను పరిష్కరిస్తున్నారు. మరోవైపు.. ఇప్పటికి వచ్చిన బెదిరింపు కాల్స్ అన్నీ ఫేక్ అని అధికారులు నిర్ధారించారు. ఇదిలా ఉంటే.. తాజాగా మరో విమానానికి బెదిరింపు కాల్ వచ్చింది. దీంతో.. చెన్నై నుండి ముంబైకి వెళ్తున్న ఇండిగో 6%జు% 5314 విమానం ముంబై విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ అయింది.ముంబైలో ల్యాండ్ అయిన అనంతరం.. విమాన సిబ్బంది ప్రోటోకాల్‌ను అనుసరించారు. భద్రతా ఏజెన్సీ మార్గదర్శకాల ప్రకారం విమానాన్ని ఐసోలేషన్ బేకు తరలించారు. "ప్రయాణికులందరూ సురక్షితంగా విమానం నుండి దిగారు. ప్రస్తుతం విమానం తనిఖీలో చేపట్టారు. అన్ని భద్రతా తనిఖీలు పూర్తయిన తర్వాత, విమానాన్ని టెర్మినల్ ప్రాంతానికి తరలించనున్నారు" అని ఎయిర్‌లైన్స్ ఒక ప్రకటనలో పేర్కొంది.వారం రోజుల వ్యవధిలో ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు రావడం ఇది రెండోసారి. అంతకుముందు మే 28న ఢిల్లీ నుంచి వారణాసికి వెళ్లే విమానంలో విమానానికి బెదిరింపు కాల్ వచ్చింది. బెదిరింపు నేపథ్యంలో.. విమానంలోని ప్రయాణికులను ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో అత్యవసర ద్వారం ద్వారా కిందకు దించారు. ఈ సంఘటన వీడియో క్లిప్‌ల్లో ప్రయాణికులు, విమాన సిబ్బంది వారి సామానుతో స్లైడ్‌ల ద్వారా విమానం నుండి ఎలా దిగుతున్నారో చూపించాయి. అయితే.. భద్రతా మార్గదర్శకాల ప్రకారం, ప్రయాణికులు తరలింపు 90 సెకన్లలోపు జరగాలి. అత్యవసర పరిస్థితుల్లో ప్రయాణికులు తమ లగేజీని తీసుకెళ్లకూడదు. మరోవైపు.. ఢిల్లీ ఘటనలో భద్రతా మార్గదర్శకాలను విస్మరించడంతో ఇండిగో ఇద్దరు పైలట్లు, నలుగురు క్యాబిన్ సభ్యులను తొలగించింది.

## తెలంగాణ ధనిక రాష్ట్రమా.. పేద రాష్ట్రమా?

- **నూతన తెలంగాణ పునర్నిర్మాణం చేయాలి**
- **ఆ బాధ్యత ప్రభుత్వానిదే : ఎమ్మెల్యే కూనమనేని**

**హైదరాబాద్,జూన్1(పీపుల్స్ మోటివేషన్):**

నూతన తెలంగాణ పునర్నిర్మాణం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ శాసన సభాపక్ష నేత కూనమనేని సాంబశివరావు వెల్లడించారు. తెలంగాణ ధనిక రాష్ట్రమా..? పేద రాష్ట్రమా అనేది అర్థం కావటం లేదన్నారు. తెలంగాణలో ఏ రంగం కూడా సంతృప్తిగా లేదన్నారు. సింగరేణి మాజీ సీఎండీ శ్రీధర్ వేల కోట్ల కుంభకోణానికి పాల్పడ్డారని ఆయన విమర్శించారు. సింగరేణి పదేళ్ల కుంభకోణాలపై విచారణ చేపట్టాలంటూ డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని ఇల్లందు గెస్ట్ హౌస్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. విద్యుత్ రంగం, ఇరిగేషన్ రంగంలో కూడా పూర్తిగా వైఫల్యాలు ఉన్నాయన్నారు. ఉద్యోగ కల్పన, రైతాంగం, వ్యవసాయంపై, అభివృద్ధిపై ఈ ప్రభుత్వం దృష్టి పెట్టాలన్నారు.కేసీఆర్ ఓడిపోయి అదృష్టవంతుడైనాడని, వీరిపాపాలు నేడు కాంగ్రెస్ మోస్తుందని ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలపై మా నిరంతర పోరాటం ఆగదన్నారు. తెలంగాణ గీతంపై, రాష్ట్ర చిహ్నంపై బీఆర్ఎస్ తీరు ఆక్షేపనీయమని, ఇలాంటి వాటిపై కాకుండా ప్రజా సమ్యసలపై దృష్టిపెట్టాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ బతికుండాలని ఆయన పేర్కొన్నారు. తప్పుడు పద్దతుల్లో మత విద్వేశాలు రెచ్చగొడుతున్న బీజేపీ దేశ అభివృద్ధి పూర్తిగా విఫలం అయిందని తీవ్రంగా విమర్శించారు. బీజేపీ రాజ్యాంగానికి భిన్నంగా వ్యవహరిస్తోందన్నారు. బీజేపీకి తెలంగాణలో స్థానం ఉండకూడదంటే బీఆర్ఎస్ బతకాలన్నారు. కాంగ్రెస్ గెలుపు కమ్యూనిస్టుల ద్వారానే సాధ్యమన్నారు. డబ్బులతో పని లేని ఎన్నికల కోసం పోరాటాలు చేస్తామన్నారు. ప్రజల కోసం పుట్టిందే కమ్యూనిస్టు పార్టీ అంటూ ఆయన వ్యాఖ్యానించారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation



# తండ్రిని తలచుకుంటూ.. మహేశ్ ఎమోషనల్ పోస్ట్

తెలుగు చిత్ర పరిశ్రమ స్థాయిని పెంచిన నటుడు కృష్ణ. అర్ధ శతాబ్దం పాటు తన సత్తా చాటిన ఈ లెజెండరీ నటుడి జయంతి నేడు. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా సెలబ్రిటీలు, అభిమానులు ఆయన్ని గుర్తుచేసుకుంటూ పోస్ట్‌లు పెడుతున్నారు. ఇక తన తండ్రిని తలచుకుంటూ మహేశ్ బాబు ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. 'పుట్టినరోజు శుభాకాంక్షలు నాన్న. మిమ్మల్ని ప్రతి క్షణం మిస్ అవుతున్నాను. నా ప్రతి జ్ఞాపకంలోనూ మీరు ఎప్పటికీ జీవించే ఉంటారు' అంటూ కృష్ణ యంగ్ లుక్‌లో ఉన్నప్పటి ఫొటోను మహేశ్‌బాబు పంచుకున్నారు. హీరో సుధీర్ బాబు కూడా కృష్ణను తలచుకుంటూ పోస్ట్ పెట్టారు. 'హ్యాపీ బర్త్‌డే మామయ్య. మీ పక్కన కూర్చొని 'హరోం హర' చూడాలనుంది. నేను ఇలాంటి యాక్షన్ సినిమాలో నటించాలని మీరు ఎప్పుడూ ప్రోత్సహించేవారు. ఈ సినిమా మీకోసమే చేశాను. మీరు గర్వపడేలా చేస్తానని హామీ ఇస్తున్నాను' అని రాసుకొచ్చారు. అశోక్ గల్లా కథానాయకుడిగా రూపొందుతోన్న చిత్రం 'దేవకీ నందన వాసుదేవ'. ఈ సినిమాలోని రెండో పాటను కృష్ణ జయంతి సందర్భంగా విడుదల చేశారు. 'జై బోలో కృష్ణ' అంటూ సాగే ఈ పాటను ఆయనకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు.


## చైత్ర స్విమ్ షూట్ ఫోటోలు

రక్షిత్ శెట్టి హీరోగా నటించిన సప్త సరాగాలు దాటి సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది కన్నడ భామ చైత్ర జే అచర్. సోషల్ మీడియాలో చురుకుగా ఉండే ఈ భామ తాజాగా షేర్ చేసిన ఫొటోలు నెట్టింట సెగలు రేపుతున్నాయి. స్విమ్ షూట్‌లో స్విమ్మింగ్ పూల్‌లో దిగిన ఈ భామ నీటిలో తడిసిముద్దయింది. కాటుక కండ్లతో మత్తెక్కించే హావభావాలతో హొయలుపోతూ కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది. త్వరలోనే స్విమ్మింగ్ నేర్చుకుంటా. కానీ అప్పటివరకు ఇలా మెస్మరైజింగ్ పోజులతో మేనేజ్ చేస్తానంటూ ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌కు క్యాప్షన్ ఇచ్చింది. ఈ స్టిల్స్ ఇప్పుడు నెట్టింట కుర్రకారుకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి.

## టొబాకో యాడ్‌లో నటించేందుకు పుష్ప నిరాకరణ

పదికోట్లు ఇస్తామని చెప్పినా నో అన్న బన్నీ

'పుష్ప'తో పాన్ ఇండియా స్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకున్న అల్లు అర్జున్ పొగాకు కంపెనీల ఉత్పత్తుల్లో నటించేందుకు నిరాకరించారు. ఓ యాడ్‌లో నటిస్తే పదికోట్లు ఇస్తామన్న ఆఫర్‌ను సున్నితంగా తిరస్కరించారు. ఇలా పొగాకు ఉత్పత్తులకు సంబంధించి తన దగ్గరకు వచ్చిన ఓ ప్రకటనను మరో ఆలోచన లేకుండా తిరస్కరించారు. అభిమానులను తప్పదోవ పట్టించి, వారి ఆరోగ్యానికి నష్టం కలిగేలా ఎప్పుడూ ప్రవర్తించనని స్పష్టం చేశారు. కేవలం నటన మాత్రమే కాదు, సామాజిక బాధ్యతల విషయంలో అల్లు అర్జున్ ముందుంటారు. ఇప్పటికే మొక్కలు నాటే కార్యక్రమానికి తనవంతు ప్రచారం చేస్తూ, అభిమానులను సైతం ప్రోత్సహిస్తున్నారు. డబ్బు, పేరు ప్రఖ్యాతులు కన్నా కూడా అభిమానుల ప్రేమకే ఎక్కువ విలువ ఇస్తానని పలు వేదికలపైనా చెప్పారు. వరల్డ్ టుబాకో డే సందర్భంగా ఈ విషయం ప్రస్తుతం సామాజిక మాధ్యమాల వేదికగా చక్కర్లు కొడుతోంది. సుకుమార్ దర్శకత్వంలో అల్లు అర్జున్ కథానాయకుడిగా తెరకెక్కిన యాక్షన్ థ్రిల్లర్ 'పుష్ప: ది రైజ్'. ఈ మూవీ విడుదలైన తర్వాత దేశవ్యాప్తంగా పుష్పరాజ్‌కు విపరీతమైన క్రేజ్ వచ్చింది. దీనిని దృష్టిలో పెట్టుకుని ఓ ప్రముఖ పొగాకు ఉత్పత్తుల సంస్థ బన్నిని కలిసింది. తమ ఉత్పత్తులకు ప్రచారకర్తగా ఉండాలని కోరింది. ఈ ఆఫర్‌ను ఆయన నిర్మొహమాటంగా తిరస్కరించారట. ఈ యాడ్ చేస్తే రూ.10 కోట్ల వరకూ ఇస్తామని ఆఫర్ చేసినా, చేయనని స్పష్టంగా చెప్పారట. నేరుగా తీసుకోకపోయినా 'పుష్ప: ది రూల్'లో పుష్పరాజ్ ధూమపానం చేసే ప్రతి సీన్‌లోనూ బ్యాగ్రౌండ్‌లో తమ బ్రాండ్ లోగో కనిపించేలా చూడాలని కోరిందట. అందుకు కూడా బన్ని నో చెప్పారట. ప్రస్తుతం ఆయన నటిస్తున్న 'పుష్ప2: ది రూల్' ఆగస్టు 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. రష్మిక కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో ఫహద్ ఫాజిల్, సునీల్, రావు రమేశ్, అనసూయ, ధనుంజయ కీలక పాత్రలు పోషిస్తున్నారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. ఇటీవల విడుదల చేసిన ఈ చిత్రంలోని పాటలు యువతను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.




Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com